

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక




ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 23 | ఆదివారం 26, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## పేదరికం నిర్మూలన కోసం

# పి-4 విధానాన్ని తీసుకువచ్చాం

- సీఎం చంద్రబాబు
- ఏపీ సీఎం చంద్రబాబు కు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు




ముంబయి ఏప్రిల్ 25 : పేదరికం నిర్మూలన కోసం పి -4 (పబ్లిక్ -ప్రైవేట్ -పీపుల్ పార్టీనేర్షిప్ ) విధానాన్ని తీసుకువచ్చామని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు కలిసి పేదల అభ్యున్నతికి కృషి చేయడమే ఈ పి -4 లక్ష్యమని వ్యాఖ్యానించారు. సంపదను సృష్టించి, ఆ సంపదను తిరిగి పేదల సంక్షేమానికి మళ్లించేలా ఈ విధానం ఉ ఒడబోతుందని సీఎం వివరించారు. ముంబై పర్యటనలో చంద్రబాబుకు లభించిన ఈ గౌరవం ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల ఆకర్షణకు మరింత బలాన్ని చేకూర్చనుందని అధికారులు తెలిపారు. అమరావతిపై సీఎం వ్యక్తం చేసిన విశ్వాసం ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుహోహోముంబై వేదికగా ప్రతిష్టాత్మకమైన 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందుకున్నారు. ప్రముఖ ఆర్థిక దినపత్రిక 'ఎకనమిక్ టైమ్స్' సీఎం దార్శనికతకు, పాలనా సంస్కరణలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది. పరిశ్రమల స్థాపన, మౌలిక సదుపాయాల కల్పన, సులభతర వాణిజ్యంలో చంద్రబాబు చూపుతున్న చొరవను కొనియాడుతూ ఎకనమిక్ టైమ్స్ ఈ అవార్డును అందించింది.

2 లో



## ప్రభుత్వ వైఫల్యాలను

# ఎండకట్టండి

### - వైస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి


అమరావతి ఏప్రిల్ 25: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వారసత్వాన్ని జగన్ ఎలా ముందుకు తీసుకువెళ్ళారనే దానిపై మనమంతా దళిత గళ సమ్మేళనంలో చర్చించుకున్నాం అనివైస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు . అమరావతి లో వైస్సార్సీపీ అద్వర్యం దళిత సమ్మేళనం లో అయన మాట్లాడుతూ ఏపీలో బలమైన ప్రతిపక్షంగా మనం ఒకవైపు మరోవైపు ప్రభుత్వం, దానికి వంతపాడుతున్న ఎల్లో మీడియా ఉన్నాయి. జగన్ కులం, మతం, ప్రాంతం చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అన్ని అందాలని చేసి

2 లో

## గూండాలకు

# జైలు లేకుంటే పైకి

### - రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్



న్యూఢిల్లీ,ఏప్రిల్ 25 : పశ్చిమ బెంగాల్‌లో రెండో విడత ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కు తోంది. రాష్ట్రం నుంచి గూండాలను ఏరి వేసేందుకు బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కట్టుబడి ఉందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 'గూండాలను జైలుకు లేకుంటే పైకి పంపిస్తాం' అని హెచ్చరించారు. హుగ్లీలో శనివారంనాడు జరిగిన రోడ్‌షోలో పశ్చిమబెంగాల్ ప్రజలకు ఎన్డీయే ఇచ్చిన హామీలను ప్రస్తావించారు. రైతుల, యువజన సంక్షేమం, మౌలిక వసతుల కల్పనపై ప్రధానంగా దృష్టిసారిస్తామని అన్నారు. బెంగాల్‌లో గూండాలకు చోటులేదని ఇంతకుముందు కూడా చెప్పాను. గూండాగిరి చేస్తే జైళ్లకు పంపుతాం. లేకంటే అంతకంటే తీవ్రపరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుంది. శాంతిభద్రతలను పటిష్టం చేస్తాం. రైతులకు గిట్టుబాటు ధరలు, యువతకు ఉపాధి, మంచి రోడ్ల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి చేపడతాం' అని చెప్పారు. 'టీఎంసీ గూండాగిరి' పేరుతో బీజేపీ ఈసారి ఎన్నికల్లో విస్తృత ప్రచారం సాగిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం ఏప్రిల్ 19న జరిగిన ఎన్నికల ర్యాలీలో

2 లో

# మోదీ, మమత ఇద్దరూ ఒక్కటే

### - విపక్ష నేత రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ ఏప్రిల్ 25 : దేశంలో రెండు సిద్ధాంతాల మధ్య పోరాటం జరుగుతోందని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. ఒకవైపు కాంగ్రెస్ ఐకమత్యం, సోదరభావం ఉంటే, మరోవైపు బీజేపీ విద్వేషం ఉందన్నారు. బంగాల్‌లోని హూగ్లీ జిల్లాలో రాహుల్‌గాంధీ రెండోవిడత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ, బంగాల్ సీఎం మమతాబెనర్జీపై తీవ్ర ఆరోపణలు చేశారు. మోదీ, మమత ఇద్దరూ ఒకటేనని, వారు ధనవంతులకే సాయం చేస్తున్నారని రాహుల్ విమర్శించారు. వారికి అధికారమే ముఖ్యమని, పేదల సమస్యలు పట్టించుకోరని ఆరోపించారు. "ప్రధాని మోదీ ప్రజల కోసం ఏమీ చేయరు. ఆయన ఇద్దరు ముగ్గురు పారిశ్రామికవేత్తల కోసం మాత్రమే పనిచేస్తారు. దీనివల్ల కలిగే పూర్తి ప్రయోజనం కేవలం నరేంద్ర మోదీకి లేదా బీజేపీ నాయకులకు, బీజేపీ సంస్థలకు మాత్రమే అందుతుంది. ఇక్కడ మమతా

2 లో

# తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)

### -కల్వకుంట్ల కవిత

తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో కొత్త పార్టీని ప్రకటించిన కవిత--బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మను కోల్పోయిందన్న ఆరోపణ--కేసీఆర్ మారిపోయారని, ఆయన మన మనిషి కాదంటూ తీవ్ర విమర్శలు-- సామాజిక తెలంగాణే లక్ష్యమని, రెండేళ్లలో అధికారంలోకి వస్తామని ధీమా--తప్పకుండా తెలంగాణకు ముఖ్య మంత్రిని అవుతానని స్పష్టం చేసిన కవిత హైదరాబాద్ ఏప్రిల్ 25 (నమస్తే నారద ) తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, తెలంగాణ జాగృతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రారం భించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' పేరుతో తన పార్టీని ప్రకటించి, రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆమె పార్టీ పేరును, జెండాను ఆవిష్కరించారు. పసుపు, ఆకుపచ్చ, నీలం రంగులతో కూడిన జెండా మధ్యలో తెలంగాణ మ్యాప్, దానిపై టీఆర్ఎస్ అనే అక్షరాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కవిత మాట్లాడు






తూ... బీఆర్ఎస్ పార్టీ, దాని నాయకత్వంపై తీవ్రస్థాయి లో విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఆత్మను పూర్తిగా కోల్పోవడం వల్లే తాను కొత్త పార్టీ పెట్టాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ఉద్యమ నాయకుడైన కేసీఆర్ అభివృద్ధి రథం గాడి తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన కొన్ని తప్పుల్లో భాగ స్వామినేనని అంగీకరిస్తూ, ఇప్పుడు ఆ తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. "ప్రస్తుతం ఉన్న కేసీఆర్ ఒకప్పటి కేసీఆర్ కాదు. ఆయన 'మర మనిషి'గా మారిపోయారు, మన మనిషి కాదు. ఆయన గుంట నక్కల చేతిలో ఖైదీగా

2 లో

# ఏపీ హైకోర్టు సీజేగా జస్టిస్ లీసా గిల్

అమరావతి ఏప్రిల్ 25 : ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణస్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్.. ఆమెతో ప్రమాణం చేయించారు.జస్టిస్ లీసా గిల్ స్వస్థలం చండీగఢ్. అక్కడ కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌లో పాఠశాల విద్య, ప్రభుత్వ మహిళా కాలేజీలో హ్యూమానిటీస్‌లో డిగ్రీ చదివారు. పంజాబ్ యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం పూర్తిచేశారు. 1990లో న్యాయవాదిగా పేరు నమోదుచేసుకొని పంజాబ్-హరియాణా హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించారు. సివిల్, క్రిమినల్, రెవెన్యూ, రాజ్యాంగపరమైన కేసుల ద్వారా అన్ని రంగాల్లో అనుభవం గడించారు. సుదీర్ఘకాలం చండీగఢ్‌కు, పలు ప్రభుత్వరంగ బోర్డులకు, కార్పొరేషన్లకు ప్రాతినిధ్యం వహించారు. 2014 మార్చి 31న పంజాబ్-హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.



# యూజ్ అండ్ కిల్'.. ఇదే జగన్ పాలసీ

### -మంత్రి మండిపల్లి



'అమరావతి ఏప్రిల్ : యూజ్ అండ్ కిల్'... ఇదే వైసీపీ అధినేత జగన్ పొలిటికల్ ముఖచిత్రం అని, అధికారం కోల్పోయి రెండేళ్లు గడుస్తున్నా ఆ పార్టీ పద్ధతి మార్చుకోలేదని రాష్ట్ర రవాణశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. తాడేపల్లి ప్యాలెస్ కేంద్రం గా వైసీపీ నేతలు ఇప్పటికీ కమాండ్ కంట్రోల్ నడుపుతూ రాష్ట్రంలో అరాచకాలకు పాల్పడుతున్నారని

2 లో

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక


# సంపాదకీయం

## పాంచజన్యం పూరించిన కవిత !

కల్వకుంట్ల కవిత..ఈ పేరు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలంగాణలో కవిత అంటే బతుకమ్మ అన్న స్థాయిలో ప్రాచుర్యం పొందారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా దివిటీ పట్టి వెలగించారు. తండ్రి కెసిఆర్ ఒడిలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కవిత..ఇవాళ తండ్రి పార్టీని ధిక్కరించి.. తండ్రినే ఎదిరించి.. నిలదీసే స్థాయిలో..కొత్తగా పార్టీని ప్రకటించి పాంచజన్యం పూరించారు. ఒక్కరోజు తేడాలో పాత టిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం జరుగనుంది. దానికి రెండ్రోజుల ముందు కవిత తన పార్టీ కోసం ఎంచుకున్న తేదీ యాదృచ్ఛికం కాకపోయినా...ముహూర్త బలం ఉండేవుంటుంది. ఓ మహిళగా కవిత మహిళా లోకానికి బాగా తెలుసు. బతుకమ్మతో తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటారు. తెలంగాణ ఉద్యమం లో మమేకం అయ్యారు. తెలంగాణ ఏర్పడితే అందరూ బాగుపడతారని నమ్మి అంతా కెసిఆర్ జెండా మోసారు. కానీ తెలంగాణ ఆగమయ్యింది. కెసిఆర్ కుటుంబం బాగుపడ్డది. అవినీతిలో ఆరితేరారు. లక్షల కోట్లు వెనకేసుకున్నారు. ఈ అవినీతి, తెలంగాణ ఆకాంక్షలను పక్కదారి పట్టించిన తీరుతోనే కెసిఆర్ పార్టీని ప్రజలు బొందపెట్టారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చాక ఉన్న పేగుబంధం కూడా తెగిపోయింది. బిఆర్ఎస్ అవినీతిని ఎదరించిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు అదే దారిలో ప్రయాణిస్తున్నారు. రెండున్న రేళ్లు కావస్తున్నా..ఒక్కటంటే ఒక్క నిర్మాణాత్మక పని చేయలేదు. రేషన్ కార్డులు ఇచ్చాం..సన్న బియ్యం ఇచ్చాం..ఇదే పల్లవి. కానీ ప్రజల బాధ మరోలా ఉంది. ధాన్యం కొనడం లేదు. గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఉద్యోగాలు దక్కడం లేదు. అవినీతి పెరిగింది. పైసా ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. కిందిస్థాయి నుంచి మంత్రుల వరకు అవినీతి అంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు. వెలుగమట్ల ఘటన ఒక్కటి చాలు..పేదలను ఎంతగా రాచి రంపాన పెట్టారో అర్థం చేసుకోవచ్చు. 50శాతం ఉన్న మహిళలు. 50 శాతం ఉన్న దళిత,గిరిజన, బహుజనులకు రాజ్యాధికారంలో చోటులేదు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ...తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భావం అన్నది ఒక అవసరం. ఆవశ్యకత కూడా ఉంది. ప్రజల పక్షాన పోరాడాల్సిన పార్టీ ఒకటి ఇప్పుడు తక్షణా వసరంగా ఉంది. ఎందుకంటే రాజకీయ పార్టీలన్నీ తమ సొంత ఎజెండాతో పనిచేస్తున్నాయి. సొంత వ్యవహారాల కోసం పనిచేస్తున్నాయి. అన్నింటికి మించి అవినీతి, ఆశ్రిత పక్షపాతంలో కూరుకుపోయాయి. కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి కూడా తెలంగాణకు చేసిందేమీ లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఊదరగొట్టుడే తప్ప నిలబడి తెలంగాణ పురోగతికి చేసిందేమీ లేదు. నిత్యం విమర్శలు తప్ప మరో ఎజెండా దానికి లేదు. అందుకే గత ఏడాదిగా ప్రజల్లో తిరుగుతూ..వారి సమస్యలను వింటూ..సమస్యలపై పోరాడుతూ వస్తున్న కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. గతంలో ఓమారు పార్టీ పెడతామని ప్రకటించిన సమయంలో పార్టీ పేరు గురించి అడిగితే ..అప్రయత్నంగానే టిఆర్ఎస్ పేరు కూడా ఖాళీగా ఉందన్నారు. అయితే అంతా టిఆర్ఎస్ పేరును ఓన్ చేసుకుంటుందని భావించారు. కానీ తెలివిగా టిఆర్ఎస్‌నే ప్రకటించినా..తెలంగాణ రాష్ట్రసేనగా ప్రకటించి ఆశ్చర్య పరిచారు. ఇది ఓ రకంగా బిఆర్ఎస్ పార్టీకి ష్యాక్ లాంటిదే. టిఆర్ఎస్ పార్టీని పునరుద్దరించాలనుకున్న ఆ పార్టీకి ఇదో అశనిపాతం లాంటిదే .నిజానికి గత టిఆర్ఎస్‌లో ఉంటూ.. తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్న కవిత మాటలు ముమ్మాటికీ నిజం. జాగృతి ద్వారా తెలంగాణ సాంస్కృతిక దీపాలను వెలిగించారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నామంటే అందులో కవితనే కనిపిస్తారు. నిజానికి తెలంగాణ తెచ్చుకుంటే దరిద్రం పోతుందన్న భావనలో ఉండి పోరాడిన వారంతా ఆగమయ్యారు. ఆ కలలు నిజం కాలేదు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించిన వారంతా భంగపడ్డారు. పోరాటంలో ముందున్న కోదండరామ్ లాంటి వారు బయటకు తోయబడ్డారు. ఆయనే మరో పార్టీ పెట్టాల్సి వచ్చింది. కానీ ప్రజల మద్దతుల లేకపోవడంతో ఆయన ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతున్నారు. కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలను ప్రశ్నించే శక్తి కూడా లేకుండా పోయింది. తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు బేడీలు పడ్డాయి.. లాఠీలు విరిగాయి. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం గుప్పిట్లో బతికారు. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బిక్కుబిక్కుమంటూ బతికింది. ఇవన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా మార్పు రాలేదు. మార్పు తెచ్చామని, స్వేఛ్చను ఇచ్చామని ప్రకటించుకున్నా..అది సాకారంకాలేదు. సామాజిక తెలంగాణ అన్నది నినాదంగా మారింది. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్న కవిత కష్టపడితే..ఆ పేరు సంపాదించుకోవచ్చు. కేవలం నినాదాల కోసం కాకుండా ప్రజలను అక్కున చేర్చుకునే అమ్మగా మారితే ప్రజలు బ్రహ్మరథం పడతారు.





# వేకువజాము అకస్మాత్తుగా పోలీసుల రాక

### - గుర్రంకొండలో వజ్రప్రహార్ ఆపరేషన్

మదనపల్లె ఏప్రిల్ 25, : ప్రజలకు భద్రత కల్పించడమే ధ్యేయంగా అన్నమయ్య జిల్లా పోలీసులు సరికొత్త వ్యూహంతో ముందుకు సాగు తున్నారు. నేడు తెల్లవారు జామున ఊరంతా ప్రశాంతంగా నిద్రిస్తున్న వేళ, గుర్రంకొండ పట్టణం లోని ఇందిరమ్మ, జగనన్న కాలనీల్లో ఒక్కసారిగా పోలీసుల సందడి మొదలైంది. ఇది కేవలం తనిఖీ కాదు, కాలనీలను నేర రహితంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్ వజ్రప్రహార్. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు, రాయచోటి డీఎస్పీ ఎం.అర్. కృష్ణ మోహన్ నాయకత్వం లో పోలీసులు వ్యూహాత్మకంగా రంగంలోకి దిగారు. ఉదయం 4 గంటలకే సుమారు 65 మంది పోలీసు అధికారులు, సిబ్బంది కాలనీల్లో అడుగుపెట్టారు. అధునాతన ఈగల్ టీమ్ డ్రోన్ కెమెరాలు గగనతలం నుండి కాలనీల ప్రతి అంగుళాన్ని పర్యవేక్షించాయి. ఆకాశం నుండి పోలీసుల నిఘా ఉండటంతో, అసాంఘిక శక్తులు ఎటు వెళ్లినా తప్పించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలతో మమేకమైన పోలీసులు ఇది కేవలం సోదాల కోసం చేసిన ఆపరేషన్ కాదని ప్రజల భద్రత చేసిన ప్రయత్నం. దాదాపు 1350 మంది కాలనీ వాసులతో పోలీసులు ముఖాముఖి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా కొత్తవారు వస్తే వెంటనే పోలీసులకు తెలియ జేయాలని అవ గాహన కల్పించారు. సరైన పత్రాలు లేని 22 బైకులు, 6 ఆటోలు, ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చట్టం అందరికీ సమాన మేనని మరోసారి నిరూపించారు. మాదక ద్రవ్యాల వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లే పాత నేరస్తుల ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచామని డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణ మోహన్ స్పష్టం చేశారు. మీరు తప్పు చేస్తే, చట్టం తన పని తాను చేసుకు పోతుంది. పీడీ యాక్ట్, పిఐటి. ఎన్డిపిఎస్ యాక్ట్ వంటి కఠిన చట్టాల ద్వారా నేరగాళ్లను కటకటాల్లోకి పంపు తామని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ ఆపరేషన్ లో వాయల్పాడు సర్కిల్ సిఐ బి. రాఘవ రెడ్డి, కలకడ సర్కిల్ సిఐ లక్ష్మన్న, కలికిరి సీఐ అనిల్ కుమార్, గుర్రంకొండ ఎస్ ఐ డి. రవీంద్రబాబు, కలకడ ఎస్ ఐ రామాంజ నేయులు, చిన్న మండ్యం ఎస్ఐ వి. సుధాకర్, వాయల్పాడు ఎస్ఐసి తిప్పే స్వామి, కలికిరిఎస్ఐ పి.వి. రమణ తో పాటు వివిధ స్టేషన్లకు చెందిన పోలీస్ సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

## మోదీ, మమత ఇద్దరూ ఒక్కటే

కూడా అదే చేస్తున్నారు. బంగాల్‌లో ఎవరికైనా ఉపాధి కావాలంటే, టీఎంసీలో ఏదో ఒక బంధుత్వం ఉండాలి, లేకపోతే అది దొరకదు. టీఎంసీ గూండాలు, టీఎంసీ వ్యక్తుల కోసం ఆమె పని చేస్తారు తప్ప, సామాన్య ప్రజలకు ఎలాంటి సహాయం చేయడం లేదు." మరోవైపు, ప్రధాని మోదీపై రాహుల్? గాంధీ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఓ వైపు తాను దేశభక్తుడినని మోదీ చెప్పుకుంటున్నా, వాస్తవానికి ఆయన దేశాన్ని అమ్మేస్తున్నారని రాహుల్? వ్యాఖ్యానించారు. ప్రధాని ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో భయం, ద్వేషాన్ని పెంచుతున్నారని దుయ్యబట్టారు. మణిపుర్?లో వ్యవహరించిన రీతిలోనే వారు రాష్ట్రపాలన సాగించాలని అనుకుంటున్నారని మండిపడ్డారు. వారు ఒక మతాన్ని మరొక మతంతో, అలాగే, ఒక భాషను మరొక భాషతో పోరాడేలా రెచ్చగొడతారని ఆరోపించారు. ఇదిలా ఉండగా, కొన్ని సంవత్సరాల క్రితం నిర్వహించిన భారత్? జోడో యాత్ర గురించి కూడా రాహుల్? ప్రస్తావించారు. "కొన్ని సంవత్సరాల క్రితం, కాంగ్రెస్ పార్టీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 'భారత్ జోడో యాత్ర'ను నిర్వహించింది. అందులో లక్షలాది మంది ప్రజలు పాల్గొన్నారు. అయితే, ఆ యాత్ర ఒక సాధారణ సందేశాన్ని అందించింది. బీజేపీ 'నఫ్రత్ కీ బజార్'ను తెరిస్తే, కాంగ్రెస్ 'మొహబత్ కీ దుకాన్'ను తెరవాలనుకుంటోంది. ఇదే మా సిద్ధాంతం. ఈ సిద్ధాంతం ద్వారానే దేశానికి స్వాతంత్ర్యం లభించింది, రాజ్యాంగం ఏర్పడింది, జాతి బలోపేతమైంది. నరేంద్ర మోదీ పెద్ద పెద్ద వాగ్దానాలు చేస్తారు, కానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆయన్ను పూర్తిగా నియంత్రిస్తారు. నాపై 36 కేసులు ఎందుకు ఉన్నాయో మీకు తెలుసా? ఎందుకంటే, నేను నిరంతరం, మోదీ, ఆర్?ఎస్?ఎస్?లకు వ్యతిరేకంగా పోరాడతాను కాబట్టి. కానీ, తృణమూల్? నాయకులు శారదా చిట్?ఫండ్? కుంభకోణానికి పాల్పడ్డారు. ఈ విషయం బంగాల్ ప్రజలందరికీ తెలుసు. కానీ, మమతపై మోదీ, ఆర్?ఎస్?ఎస్? ఎటువంటి విచారణ జరపదు. ఎందుకంటే వారి అసలైన పోరాటం తృణమూల్‌తో కాదు. వారి పోరాటమంతా కాంగ్రెస్ పార్టీతోనే" అని రాహుల్? గాంధీ ఆరోపించారు.

## గూండాలకు జైలు లేకుంటే పైకి

టీఎంసీ గూండాలు, సిండికేట్లు, అవినీతి శక్తులకు ఇదే చివరి ఛాన్స్ అని హెచ్చరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల లోపు ఈశక్తులన్నీ లొంగిపోవాలని, లేదంటే మే 4వ తేదీ తర్వాత ఎవర్నీ విడిచిపెట్టే ప్రసక్తేలేదని అన్నారు. ఏప్రిల్ 29లోగా సమీపంలోని పోలీస్ స్టేషన్లలో లొంగిపోవాలని సూచించారు.

## పేదరికం నిర్మూలన కోసం పి-4 విధానాన్ని తీసుకువచ్చాం

దేశ ఆర్థిక అభివృద్ధిలో ఏపీని కీలక భాగస్వామిగా మలిచినందుకు సీఎంకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా అమరావతి నిర్మాణం, పేదల సంక్షేమంపై ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదని, అది ప్రజా రాజధాని అని సీఎం అభివర్ణించారు. మరోసారి అమరావతిని నిర్మించే అవకాశం తనకు దక్కడం తన అదృష్టమని వ్యాఖ్యానించారు. నవ్యాంధ్ర నిర్మాణంలో అమరావతి ఒక ప్రపంచ స్థాయి ఐకాన్‌గా నిలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని, నిధుల పరంగా, మౌలిక సదుపాయాల పరంగా మద్దతు లభిస్తోందని వెల్లడించారు.

## యూజ్ అండ్ కిల్'.. ఇదే జగన్ పాలసీ

ఆయన ఆరోపించారు. కడపలో ఇటీవల జరిగిన పెద్ద దస్తగిరి హత్య వెనుక జగన్ ఉన్నారని, ఆయన కనుసన్నల్లోనే ఈ ఘాతుకం జరిగిందని మంత్రి సంచలన ఆరోపణలు చేశారు. జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత ముఖ్య అనుచరుడైన దస్తగిరిని, భూ లావాదేవీల గొడవల్లో భాగంగా వైసీపీ ముఠాలే హతమార్చాయని పేర్కొన్నారు. హత్య తర్వాత దస్తగిరి ఇంట్లో పోలీసులు జరిపిన తనిఖీల్లో వందల కోట్ల విలువైన ఆస్తుల డాక్యుమెంట్లు లభించాయని, వాటిలో రవీంద్రనాథ్ రెడ్డి, ఆయన భార్య, కుమారుడి పేర్లు ఉండటమే వైసీపీ ముఠాల భూదాహానికి నిదర్శనమని వివరించారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా 'దండయాత్ర' చేసే జగన్, తన సొంత జిల్లాలో, తన ముఖ్య అనుచరుడు హత్యకు గురైతే కనీసం పరామర్శించేందుకు ఎందుకు వెళ్లలేదని మంత్రి రాంప్రసాద్ రెడ్డి నిలదీశారు. ఇది ఆయన రెండు నాల్కల ధోరణికి నిదర్శనమన్నారు. గతంలో బాబాయి వివేకానంద రెడ్డిని దారుణంగా హత్య చేసి, ఆ నిందను నాటి ముఖ్యమంత్రి చంద్రబాబుపై నెట్టి 'నారాసుర రక్త చరిత్ర' అంటూ విష ప్రచారం చేసినట్టే.. ఇప్పుడు దస్తగిరి హత్యను కూడా కూటమి ప్రభుత్వంపైకి నెట్టేందుకు కుట్ర పన్నుతున్నారని దుయ్యబట్టారు. డ్రైవర్‌ను హత్య చేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు వంటి నేరస్థులను ప్రోత్సహించడం జగన్ నైజమని మంత్రి విమర్శించారు. వైసీపీకి నిజంగా చిత్తశుద్ధి, నైతికత ఉంటే తక్షణమే అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు అక్రమంగా సంపాదించి, భూకబ్జాలు చేసి కట్టుకున్న ప్యాలెస్‌లు, వారి దౌర్జన్యాలపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. భూములు, ఆస్తులు కోల్పోయిన బాధితులందరికీ న్యాయం చేసి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. రాయలసీమలో నేర సామ్రాజ్యాలు స్థాపించడం జగన్‌కే చెల్లిందని, అందుకే అక్కడి ప్రజలు వైసీపీని భూస్థాపితం చేశారని అన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ఎండకట్టండి

చూపించారు, కానీ చంద్రబాబు మాత్రం ఎలా వడబోసి ప్రభుత్వ పథకాలు కోత విధించాలా అని చూస్తున్నారు. కట్టుకథలు అల్లడం, ఎక్కడో జరిగిన చిన్న సంఘటనను రాష్ట్రమంతా ఇలాగే ఉందని ప్రచారం చేయడంలో చంద్రబాబును, టీడీపీ నేతలను మించినవారు లేరు, అన్ని అబద్దాలు, మోసపు మాటలే, చంద్రబాబు చేసిందేమీ చెప్పుకోలేక తప్పుడు ప్రచారాలతో తన సొంత మీడియాతో రోజువారీ ప్రచారాలు చేస్తున్నారు. ఆసుపత్రుల్లో మందులు లేక, ఆరోగ్యశ్రీ నిర్వీర్యమైన తీరు, ఫీజురీఇంబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయిన తీరు, మద్దతు ధరలు లేవు ఇవన్నీ అడగకుండా గొడ్డలి పార్టీ అని దస్తగిరి హత్య అని ఇలా ప్రచారాలు చేస్తున్నారు. వారం రోజులైంది లోకేష్ ఎక్కడున్నారో తెలుసా, మన హయాంలో ఏ మంత్రి అయినా ఇతర దేశం వెళ్ళాలంటే అవసరమా అని ఆలోచించేవారు, కానీ ఇప్పుడు ఒక బాధ్యతాయుతమైన మంత్రి రహస్యంగా పర్యటన ఏంటి, ప్రజలకు చెప్పాల్సిన అవసరం లేదా. రెండేళ్ళలో పదుల సంఖ్యలో హత్యలు, గ్రామ బహిష్కరణలు జరుగుతూనే ఉన్నాయి కానీ ఇవి ఎక్కడా బయటికి రావు. చంద్రబాబులా మాయూపాయాలు మనకు తెలీదు. మనం ప్రజలపక్షాన పోరాడుతూనే ఉన్నాం. చంద్రబాబు పాలన చూస్తే రెండేళ్ళు గడుస్తున్నా ఇప్పటికీ జగన్ పాలన వల్లే ఇదంతా అని మొదలుపెడుతున్నారు. కేవలం ప్రచారం నమ్ముకుని పాలన సాగుతోంది, మరోవైపు దోపిడీ దీనికి పోలీసులు అండగా ఉన్నారు. ఇప్పుడు కొత్తగా వాంగ్మూలం పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారు. ప్రతి పనిలో కమిషన్లు,వాటాలు,దోపిడి, సొంత ఆదాయం ఎలా పెంచుకోవాల నేదానిపై పీహెచ్‌డీ చేశారు. సంక్షోభం వస్తే ఆనందం, దానిని అడ్డం పెట్టుకుని దోచుకోవడం రివాజుగా మారింది. భూకేటాయింపులు, పరిశ్రమలు, పెట్టుబడులు ఇవన్నీ ఏదీ వాస్తవాలు కాదు. ఉద్యోగులకు బకాయిలు పేరుకుపోతున్నాయి. చంద్రబాబు చేస్తున్న మాయాయుద్ధాన్ని మనం ధీటుగా ఎదుర్కోవాలి, చంద్రబాబు అండ్ కో చేస్తున్న తప్పుడు ప్రచారానికి అంతేలేదు, తిరుమల లడ్డూ వ్యవహారంపై చేసిన రచ్చ అంతా ఇంతా కాదు, చంద్రబాబు తనకు, తన బినామీలకు లాభం చేయడానికే ఇదంతా చేశారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వ్యవహారం పక్కనపెట్టారు, ఇప్పుడు కొత్తగా మహిళా బిల్లుకు ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలంటున్నారు, ఇక్కడ ఎవరు వ్యతిరేకించారని సమావేశాలు, ఈ విన్యాసాలు ఎవరికీ సాధ్యం కాదు ఒక్క చంద్రబాబుకి తప్ప. అనకాపల్లి వెళ్ళి పరిశ్రమను ప్రారంభించి దస్తగిరి హత్య గురించి మాట్లాడడం ఒక్క చంద్రబాబుకే చెల్లుబాటవుతుంది. మీరంతా మీకు ఉన్న అవకాశాలు వినియోగించుకుని ప్రభుత్వ వైఫల్యాలను గట్టిగా ఎండగట్టాలి. మీలో ఆ తపన తాపత్రయం ఉంటే చంద్రబాబునాయుడు లాంటి వారిని ఎదుర్కోగలం. వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగంలో ఉన్న లక్షలాదిమంది సభ్యులు మీ గళాన్ని బలంగా వినిపించాలి అన్నారు .

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## - సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య




వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దామని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య పిలుపునిచ్చారు. శనివారం మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ చేపట్టి ప్రజల్లో చైతన్యం కల్పించారు. సిద్దయ్య మాట్లాడుతూ ఇప్పుడు మనం సాధించగలం, ఇప్పుడు మనం తప్పక సాధించాలి అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేరవయడమే ప్రధాన లక్ష్యమన్నారు. మలేరియా కేవలం అనారోగ్యం మాత్రమే కాదని, సామాజిక బాధ్యత, అప్రమత్తతతో పూర్తిగా నిర్మూలించే వ్యాధి అని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న కృషికి ప్రజల సహకారం తోడైతేనే ఫలితం ఉంటుందన్నారు. దోమల ఉత్పత్తి కేంద్రాలను నిర్మూలించడం ద్వారా మలేరియా రహిత సమాజాన్ని నిర్మించవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటరత్నం, డిహెచ్ఇఓ రెడ్డికుమారి, సిహెచ్ఓలు బసవయ్య, ప్రియదర్శిని, శంకరమ్మ, ఫయాజ్, షకీర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మహిళా పక్షపాతి

## - చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలి - డా.తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి మహిళా పక్షపాతి పార్టీ అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్లపై చర్చించేందుకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేస్తామని ఏపి సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. మహిళా రిజర్వేషన్లపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆ బిల్లుకు ఆమోదం లభించాల్సింది పార్లమెంట్ లో, అసెంబ్లీలో కాదన్నారు. డి లిమిటేషన్ బిల్లుతో లింక్ పెట్టకుండా ఒక్క మహిళా రిజర్వేషన్ బిల్ కోసమే పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎంతో మంది మహిళలు వివిధ ఉన్నత స్థాయి పదవులు అధిరోహించారన్నారు. స్థానిక ప్రభుత్వాల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని వెల్లడించారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పుల్లంపేట లో అవగాహన ర్యాలీ




పుల్లంపేట ప్రజాసీమ న్యూస్: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పుల్లంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రాంజ)లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఈఎంహెచ్వో డాక్టర్ ఎస్. శేఖర్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఎస్. అశ్విని చంద్ర ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ , ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు. "మలేరియా నిర్మూలన దిశగా -- ఇప్పుడు సాధించాలి, ఇప్పుడు సాధించగలం" అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తీవ్రమైన జ్వరం, తలనొప్పి, ఒళ్లునొప్పులు, వాంతులు వంటి లక్షణాలు ఉంటే మలేరియా అనుమానం ఉండవచ్చని, వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో ఉచిత పరీక్షలు, చికిత్స పొందాలని సూచించారు. మలేరియా నివారణలో భాగంగా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, టైర్లు, కొబ్బరి బొండాలు, వాడిన పాత్రలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండనీయకూడదని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, మురుగు నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడం, క్రిమి సంహార మందులతో శుద్ధి చేయడం, దోమతెరలు ఉపయోగించడం ద్వారా దోమల నుండి రక్షణ పొందవచ్చని వివరించారు. ప్రతి శుక్రవారం "డ్రై డే -- ఫ్రైడే" పాటించడం ద్వారా మలేరియా నియంత్రణ సాధ్యమని చెప్పారు. మలేరియా రహిత సమాజం నిర్మాణమే ప్రపంచ మలేరియా దినోత్సవ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పి. మహేష్, కె.వి. సుబ్బారెడ్డి, ప్రసన్న కుమార్. లక్ష్మీ నారాయణమ్మ. ఎంఎల్హెచ్పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు అధికారులు న్యాయం చేయాలి

## - తల్లెం భరత్ కుమార్ రెడ్డి



రైల్వేకోడూరు,(ప్రజా సీమ) : రైల్వే కోడూరు మండలం నేషనల్ హైవే అనుకుని ఉన్న సెట్టిగుంట గ్రామ పరిధిలోని మామిడి తోటలను రైతులతో కలిసి రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రెవెన్యూ మరియు ఎన్హెచ్ఎఐ అధికారులు కనీస మద్దతు ధర ఇవ్వకుండా అన్యాయం చేశారని, కనీసం రైతుల సమస్యలు చెప్పుకునే అవకాశం ఇవ్వకుండా ఇలా చెయ్యడం దారుణమని ఇలాంటి చర్యవలన రైతులు నష్టపోతారని ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని భరతకుమార్ రెడ్డి అధికారులను కోరారు.

# రాజంపేటలోని అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్ర విద్యార్థుల కోసం నిర్వహించిన మూట్ కోర్ట్




రాజంపేట (ప్రజా సీమ) : రాజంపేటస్థానిక అన్నమాచార్య విశ్వవిద్యాలయంలోని న్యాయశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన 'మూట్ కోర్ట్' సెషన్లు అత్యంత ఆసక్తికరంగా సాగాయి. న్యాయ విద్యార్థులలో కేవలం పుస్తక పరిజ్ఞానమే కాకుండా, వాస్తవ ప్రపంచంలో న్యాయస్థానాలు ఎలా పనిచేస్తాయో అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ మరియు న్యాయ విభాగం డీన్ మాట్లాడుతూ, మూట్ కోర్ట్ అనేది న్యాయ విద్యార్థులకు ఒక 'ప్రయోగాత్మక ప్రయోగశాల' వంటిదని పేర్కొన్నారు. తరగతి గదిలో నేర్చుకున్న చట్టాల సెక్షన్లు మరియు నిబంధనలను ఒక ఊహాజనిత కేసు ద్వారా ఎలా విశ్లేషించాలో ఈ సెషన్లలో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు కోర్టు వాతావరణం: విశ్వవిద్యాలయ ప్రాంగణంలోనే ఒక కృత్రిమ న్యాయస్థానాన్ని ఏర్పాటు చేసి, నిజమైన కోర్టు వాతావరణాన్ని ప్రతిబింబించేలా చేశారు కేసు విశ్లేషణ విద్యార్థులకు సంక్లిష్టమైన సివిల్ మరియు క్రిమినల్ కేసులను ఇచ్చి, వాటిపై లోతైన పరిశోధన చేసేలా ప్రోత్సహించారు. వాదనలు విద్యార్థులు ప్రాసిక్యూషన్ మరియు డిఫెన్స్ తరపు న్యాయవాదులుగా విడిపోయి, న్యాయమూర్తుల ముందు తమ వాదనలను బలంగా వినిపించారు మెమోరియల్స్ దాఖలు: కోర్టులో వాదించడానికి ముందు విద్యార్థులు వ్రాతపూర్వక వాదనలు సిద్ధం చేయడంపై ప్రత్యేక శిక్షణ పొందారు. న్యాయమూర్తుల ప్రశ్నలు వాదనల సమయంలో న్యాయమూర్తుల పాత్ర పోషించిన సీనియర్ అధ్యాపకులు మరియు అతిథి న్యాయవాదులు అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు ఎంతో చాకచక్యంగా సమాధానాలిచ్చారు. ఈ సెషన్ల ద్వారా విద్యార్థులు చట్టపరమైన పరినైపుణ్యాలను పెంపొందించుకున్నారు. ముఖ్యంగా, భవిష్యత్తులో నిజమైన న్యాయస్థానాలలో వాదించేటప్పుడు ఉండాల్సిన ఆత్మవిశ్వాసాన్ని ఈ కార్యక్రమం పెంపొందించిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయ మేనేజ్మెంట్ ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి ప్రయోగాత్మక విద్య ఎంతో అవసరమని, అన్నారు ఈ కార్యక్రమంలో లా డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి మౌనిక, శ్రీ లక్ష్మ, దివ్య మరియు విద్యార్థులు భార్గవ్, వల్లి, అక్షిత మరియు ఇతర విద్యార్థులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత - ప్రజల ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యం

## - ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు - 232 కీలక ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

## - అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడి






మదనపల్లె (ప్రజా సీమ) : జిల్లాలో గ్రామీణ రోడ్లు – జాతీయ,రాష్ట్ర రహదారుల కలయిక ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని,ఇందుకు యుద్ధ ప్రాతిపదికన స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మదనపల్లి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రహదారుల భద్రతపై జిల్లాస్థాయి కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా జాతీయ,రాష్ట్ర రహదారులకు అనుసంధానమయ్యే రహదారుల వద్ద స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు,లైటింగ్ వంటి భద్రతా చర్యలను వెంటనే చేపట్టాలని స్పష్టం చేశారు. గత సమావేశంలో నిర్ణయించిన మేరకు ఈ పనుల కోసం ఇప్పటికే పోలీస్ శాఖ,ఇంజనీరింగ్ విభాగాలు సమన్వయంతో పని చేసి 232 అవసరమైన పాయింట్లను గుర్తించారని,ఇందులో 50 ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారన్నారు. మిగిలిన 182 ప్రదేశాలలో కూడా యుద్ధ ప్రాతిపదికన స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 19 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందని,14 చోట్ల భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి బ్లాక్ స్పాట్,మలుపుల వద్ద ప్రమాదాలను తగ్గించే దిశగా వేగనిరోధకం,లైటింగ్,హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లాక్ స్పాట్స్ మరియు ఇతర అవసరమైన ప్రదేశాలలో స్పీడ్ డిటెక్టెడ్ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు సూచించారు. అనధికారికంగా సైలెన్సర్లను మోడిఫై చేసి ఎక్కువ శబ్దంతో వెళ్లే వారిపై పోలీసు మరియు రవాణా శాఖలు సంయుక్తంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా టమోటా యార్డ్ వద్ద ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు మార్కెట్ నిర్వహణకు ప్రత్యామ్నాయ మార్గాలుగా ప్రభుత్వ,ప్రైవేటు స్థలాలను పరిశీలించాలని మునిసిపల్,రెవెన్యూ,ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. రోడ్డు భద్రత చర్యలను పటిష్టం చేసి ప్రజల భద్రత,ప్రాణనష్ట నివారణకకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి రహదారుల భద్రత ప్రమాణాలలో పోలీస్ శాఖ ద్వారా తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టరుకి వివరించారు. ఈ సంవత్సరం రహదారుల ప్రమాదాల వివరాలు,హిట్ అండ్ రన్ కేసులు,రహదారులపై భద్రత అవగాహన కార్యక్రమాలు,బ్లాక్ స్పాట్లపై (ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలు) తీసుకున్న చర్యలు, తదితర అంశాలను వివరించారు. రాత్రులు తొమ్మిది నుంచి ఉదయం ఆరు వరకు స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని,డ్రంక్ అండ్ డ్రైవుపై గట్టి నిఘా ఉంచినట్లు తెలిపారు. మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు 15 ప్రాంతాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు. ఆటో స్టాండ్ ఏర్పాటు,ఎన్టీఆర్ కూడలి నుంచి చిత్తూరు బైపాస్,చౌడేశ్వరి కూడలి నుంచి టౌన్ బ్యాంక్,గొల్లపల్లి నుంచి వెంగమాంబ కూడలి,ఎస్టేట్ కూడలి నుంచి వెన్నెల రెస్టారెంట్,కొత్త పోలీస్ కార్యాలయం నుంచి బెంగళూరు మార్గంలోని చిప్పిలి వరకు మీడియన్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పట్టణం నందలి ఇరుకు మార్గాలుగా ఉన్న చంబకూరు రోడ్డు,ఎన్టీఆర్,మల్లికార్జున,టౌన్ బ్యాంకు కూడళ్ళు,సిటిఎం రోడ్డు శివాలయం ప్రాంతాలలో ట్రాఫిక్ నియంత్రణకు,బెంగళూరు బస్టాండ్,చిత్తూరు బస్టాండ్ ఇతర ప్రదేశాల్లో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. అనంతరం పలు అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈసమావేశంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, జిల్లా రవాణా శాఖ అధికారి అశోక్ ప్రతాప్ రావు, ఆర్ అండ్ బి అధికారి,హైవే అధికారులు,డిఎంహెచ్వో,పోలీస్ శాఖ అధికారులు, మునిసిపల్ కమిషనర్ ప్రమీల,డిఎంహెచ్ఓ, జిల్లాఅధికారులు,డిఎస్పి పావని ఎస్.హెచ్.ఓలు తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత సర్వ మానవాళికి దిక్సూచిక

## ఏఎస్ఐ సుబ్బరామచంద్ర



సిద్ధవటం( ప్రజా సీమ ) :భగవద్గీత సర్వ మానవాళికి దిక్సూచికగా నిలుస్తుందని సిద్ధవటం ఏఎస్ఐ సుబ్బరామచంద్ర అన్నారు. సిద్ధవటం మండలం మాధవరం–1లోని శ్రీ భద్రావతి భావనారాయణ,శ్రీ కోదండ రామస్వామి సంయుక్త దేవాలయంలో శ్రీమద్ భగవద్గీత అవగాహన కార్యక్రమ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శనివారం శ్రీమద్ భగవద్గీతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో శ్రీమద్ భగవద్గీత, శ్రీమత్ భాగవతము, శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ మహా విష్ణు సహస్రనామ పారాయణం, గోవింద నామములు ఆధ్యాత్మిక వక్తలచే నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ.. భగవద్గీతలో ఉన్న ఉపదేశాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా ఉండి,కష్టకాలాల్లో ధైర్యం, స్థిరత్వం అందిస్తాయని చెప్పారు. ప్రతి వ్యక్తి తన పనిని నిబద్ధతతో చేయడం ద్వారా విజయాన్ని సాధించగలడని, ఇదే గీతా సందేశమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వక్తలు రిటైర్డ్ తహసిల్దార్ జయన్న,బండి శ్రీరాములు, మాడా రాజశేఖర్,టీచర్లు రూప,శాంతి పాల్గొన్నారు. శ్రీ భద్రావతి భావనారాయణ, శ్రీ కోదండరామస్వామి సంయుక్త ఆలయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
ఆదివారం 26-04-2026


# టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి




సిద్ధవటం( ప్రజా సీమ ) : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన శనివారపు మోహన్ రెడ్డిని శనివారం ఉదయం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నివాసం వద్ద మోహన్ రెడ్డిని ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి సాల్వాతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ కష్టపడే కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు గుర్తుపెట్టుకుంటుందని ఉదాహరణకు మోహన్ రెడ్డి అని గ్రామస్థాయి నుంచి మండల స్థాయికి మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి పార్టీ పదవులు అందడం జరిగిందని వారు తెలియజేశారు అనంతరం మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పోలి సుబ్బారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, సిద్ధవటం మండల సింగల్ విండో అధ్యక్షులు, దారపునేని దశరథ రామానాయుడు, శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం చైర్మన్, జింగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, సిద్ధవటం మాజీ ఎంపీపీ, రామిరెడ్డి నరసింహారెడ్డి, టీడీపీ యువ నాయకులు, తుర్ర ప్రతాప్ నాయుడు, నాగం నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కుక్కలు బాబోయ్ కుక్కలు



## - ప్రజలను వెంటాడుతున్న వైనం
## - బజారులో వెళ్లాలంటేనే హడల్
## - చిన్నారులకు అపాయంగా మారిన కుక్కలు
## - పుల్లంపేటలో కుక్కల బెడద

పుల్లంపేట (ప్రజా సీమ):పుల్లంపేట బజార్ వీధిలో వీధికుక్కల దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. బస్టాండ్ నుండి సాయిబాబా గుడి వరకు కుక్కలు బైక్లు, సైకిళ్లు, కార్లను వెంబడిస్తూ దాడులకు దిగుతున్నాయి. చాలామంది రాత్రి వేళల్లో ఈ మార్గం గుండా వెళ్లాలన్నా, పగలు వాహనాలపై వెళ్లాలన్నా, నడిచి వెళ్లాలన్నా జడుచుకునే పరిస్థితి. వెంటపడుతూ గాయపరిచేందుకు కుక్కలు మీదికి వస్తుండడంతో అనేకమార్లు కుక్కల బారిన పడి చాలామంది గాయాల పాలయ్యారు.

శనివారం నాడు కూడా మారమ్మ దేవాలయం సమీపంలో ఒక చిన్న పిల్లవానిపై కుక్కలు దాడి చేయడం చూస్తుంటే పుల్లంపేటలో పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. చిన్నపిల్లపై దాడి చేసి గాయపరిచిన ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సమీపంలోని వారు జోక్యం చేసుకోకపోతే ప్రాణం పోయే పరిస్థితి తలెత్తేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే 50-60 మంది వరకు బాధితులు ఉన్నారన్న సమాచారం బయటకు వస్తోంది. కొందరు వీధి కుక్కలు మరి పెంచి పోషిస్తున్నారు. కుక్కలను పెంచి పోషించడంలో తప్పులేదు కానీ, అవి తమ ఇంటి రక్షణకు ఉపయోగించుకోవాలి. ఇలా ప్రజల మీదికి పిల్లల ప్రాణాల మీదికి వస్తుంటే అదుపు చేయాల్సిన బాధ్యత కూడా అటు అధికారులతో పాటు ఇటు కుక్కలను పెంచిపోసిస్తున్న యజమానులు కూడా తీసుకుంటే బాగుంటుందని, వెంటనే ప్రమాదకరంగా ఉన్న ఈ కుక్కల బెడదను అరికట్టాలని పలువురు అధికారులను కోరుచున్నారు. ఇలాగే ఉంటే ప్రాణం పోయే పరిస్థితిని మరింత విషమంగా మారుస్తోంది. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నా పట్టించుకోరా అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పంచాయతీ అధికారులు స్పందించి కుక్కల బెడదపై కఠిన చర్యలు తీసుకుని ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# మిట్స్ యూనివర్శిటీ విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్

## - బెంగళూరులోని ప్రతిష్టాత్మక మైక్రోసాఫ్ట్ కంపెనీ సందర్శన




కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు మరియు అధ్యాపకుల బృందం కలిసి ఇండస్ట్రియల్ విజిట్లో భాగంగా శనివారం బెంగళూరులోని ప్రతిష్టాత్మక ఐ.టి సంస్థ అయిన మైక్రోసాఫ్ట్ కంపెనీని సందర్శించారు.విద్యార్థులకు పరిశ్రమలోని ప్రత్యక్ష అనుభవం మరియు ఆధునిక పరిశోధనలపై అవగాహన కల్పించడం ఈ విజిట్ ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు.ఈ సందర్శనలో కంపెనీ ప్రతినిధులు ఆశ హెళ్ళ మరియు అఖిల్ విద్యార్థులకు ఏజెంటిక్ ఏ.ఐ అంటే ఏమిటి,అది ఎలా పనిచేస్తుందనే అంశాలను సులభంగా వివరించారు.స్వయం చాలకంగా నిర్ణయాలు తీసుకునే ఏ.ఐ వ్యవస్థలు ఎలా పనిచేస్తాయో,వాటిని వాస్తవ జీవితంలో ఎలా ఉపయోగించవచ్చో తెలియజేశారు.అదేవిధంగా కృత్రిమ మేధస్సు (ఏఐ),క్లౌడ్ టెక్నాలజీలు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహనాత్మక మరియు ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు.అలాగే మైక్రోసాఫ్ట్ సంస్థలో కొనసాగుతున్న పరిశోధనలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా కృత్రిమ మేధస్సు,మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్,క్లౌడ్ కంప్యూటింగ్,సైబర్ సెక్యూరిటీ,బిగ్ డేటా అనలిటిక్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్,క్వాంటంకంప్యూటింగ్‌వంటి అత్యాధునిక రంగాల్లో విస్తృత స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు జెనెరేటివ్ ఏ.ఐ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహనపెంపొందించుకుని భవిష్యత్ కెరీర్‌కు అవసర మైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జెనిఫర్,జె.విశ్వ నాథ్,అధ్యాపక బృందం మరియు 50 విద్యార్థులు పాల్గొన్నారు.

# భగవద్గీత సర్వ మానవాళికి దిక్సూచిక

## - ఏఎస్ఐ సుబ్బరామచంద్ర




సిద్ధవటం( ప్రజా సీమ ) : భగవద్గీత సర్వ మానవాళికి దిక్సూచికగా నిలుస్తుందని సిద్ధవటం ఏఎస్ఐ సుబ్బరామచంద్ర అన్నారు. సిద్ధవటం మండలం మాధవరం-1లోని శ్రీ భద్రావతి భావనారాయణ,శ్రీ కోదండ రామస్వామి సంయుక్త దేవాలయంలో శ్రీమద్ భగవద్గీత అవగాహన కార్యక్రమ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శనివారం శ్రీమద్ భగవద్గీతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో శ్రీమద్ భగవద్గీత, శ్రీమత్ భాగవతము, శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ మహా విష్ణు సహస్రనామ పారాయణం, గోవింద నామములు ఆధ్యాత్మిక వక్తలచే నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ..భగవద్గీతలో ఉన్న ఉపదేశాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా ఉండి,కష్టకాలాల్లో ధైర్యం, స్థిరత్వం అందిస్తాయని చెప్పారు. ప్రతి వ్యక్తి తన పనిని నిబద్ధతతో చేయడం ద్వారా విజయాన్ని సాధించగలడని, ఇదే గీతా సందేశమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వక్తలు రిటైర్డ్ తహసిల్దార్ జయన్న,బండి శ్రీరాములు, మాడా రాజశేఖర్,టీచర్లు రూప,శాంతి పాల్గొన్నారు. శ్రీ భద్రావతి భావనారాయణ, శ్రీ కోదండరామస్వామి సంయుక్త ఆలయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో వెలుగు 29వ వార్షికోత్సవ వేడుకలు

## - హాజరైన డీఎస్పీ,విభిన్న ప్రతిభావంతుల అసిస్టెంట్ డైరెక్టర్
## - ఘనస్వాగతం సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి
## - ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు




మదనపల్లె (ప్రజా సీమ) : అమ్మచెరువు మిట్ట నందుగల వెలుగు సంస్థ 29వ వార్షికోత్సవ వేడుకలు శనివారం అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మదనపల్లి డీఎస్పీ బి.పావని,విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిశోర్,బ్రిలియంట్ హైస్కూల్ కరెస్పాండెంట్ మొరుంపల్లి సహదేవ రెడ్డి,వెలుగు ప్రెసిడెంట్ ఎన్.వి.రమణ రావు,వెలుగు ఓల్డ్ ఏజ్ హోమ్ సూపరింటెండెంట్ ఎం.ఉదయ్ కుమార్ రెడ్డి,ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి,వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి వేదికను అలంకరించగా చిన్నారులు అతిధులను పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ముందుగా వెలుగు సంస్థ వ్యవస్థాపకురాలు పద్మజ చిత్రపటానికి పూజ కార్యక్రమాన్ని ముఖ్య అతిథుల చేతుల మీదగా జరిపించి,జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్వాగతం పాటతో చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలతో అందరినీ అలరించారు. యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ వారిచే నిర్వహించిన ఆన్లైన్ నృత్య ప్రదర్శన పోటీలలో విజయం సాధించిన మధులత,సుమియా,హాజీర, అక్షయ,అఖిల్,చరణ్ చిన్నారులకు డీఎస్పీ బి.పావని,కృష్ణ కిశోర్,ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు,షీల్డ్,మెడల్స్ అందజేశారు. మదనపల్లి డీఎస్పీ బి.పావని మాట్లాడుతూ ఇంతమంది దివ్యాంగులకు,వృద్ధులకు సేవలను అందిస్తున్న వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డిని కొనియాడారు. బ్రిలియంట్ హైస్కూల్ కరెస్పాండెంట్ యం.సహదేవ రెడ్డి మాట్లాడుతూ సాధారణ పిల్లలనే కంట్రోల్ చేయడం చాలాకష్టమని,అలాంటి ఇంత మంది దివ్యాంగులకు సేవను అందిస్తున్న వెలుగు యాజమాన్యం,సిబ్బంది ఓపికని కొనియాడారు. ఇందులో భాగంగా దివ్యాంగులు రకరకాల నృత్య ప్రదర్శనలతో ఆహుతులను అలరించారు. ముఖ్య అతిధులను సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,సిబ్బంది శాలువాలతో సత్కరించి,మెమొంటోలను అందజేశారు. చివరగా మదనపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్,రైటర్ రామ్మూర్తి వెలుగు సంస్థ స్థాపించి 29 సంవత్సరాలుగా దివ్యాంగులు,వృద్ధులకు అందిస్తున్న సేవలను కొనియాడుతూ వెలుగు సెక్రటరీని శాలువాతో సత్కరించారు. చిన్నారులు,వారి తల్లిదండ్రులు,ముఖ్య అతిధులు అందరూ ప్రేమ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ మొరుంపల్లి రజిని,వెలుగు ఓల్డ్ ఏజ్ హోమ్ సూపరింటెండెంట్ ఎం.ఉదయ్ కుమార్ రెడ్డి,ఈ.సి మెంబెర్ సుజాత,లీగల్ అడ్వైజర్ బాలజ్యోతి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత,వార్డెన్ స్వీటీ,వెలుగు సిబ్బంది,వృద్ధులు,చిన్నారులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దాడి కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్




ఒంటిమిట్ట,(ప్రజా సీమ): మండల కేంద్రమైన ఒంటిమిట్ట హరిత రెస్టారెంట్ లో పనిచేస్తున్న హర్షవర్ధన్ పై దాడి చేసిన. నిందితులు కట్టా హరికృష్ణ కట్టా బాలకృష్ణ, పూల కిరణ్ కుమార్ లను రాజంపేట ఎ.ఎస్.పి. మనోజ్ రామ్నాథ్ హెగ్డే ఐపిఎస్ సమక్షంలో హాజరు పరిచిన ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు... నిందితుల ముగ్గురిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయిందని రిమాండ్ కు తరలిస్తున్నామని వెల్లడించిన ఎ.ఎస్.పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే ఐపిఎస్ ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# చైతన్య స్వచ్ఛంద సంస్థ సేవకార్యక్రమాలు భేష్

## - స్వాధిష్ఠాన అన్నదాన ట్రస్ట్ నిర్వాహకులు ప్రశంసలు




మదనపల్లె (ప్రజా సీమ) : తిరుపతిలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం అందిస్తున్న స్వాధిష్ఠానా అన్నదాన సేవా ట్రస్ట్ విజయ బృందం మదనపల్లి దేవత నగర్ నాలుగవ నెంబర్ రోడ్డు నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను శనివారం సందర్శించి పిల్లల యోగక్షేమాలను యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు.చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను విపులంగా వివరించారు.చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవిత రాణి మాట్లాడుతూ మా సంస్థ 2002 నుంచి నేటి వరకు దాదాపు 400 మంది చిన్నారులకు ఆశ్రయం కల్పిస్తూ అండగా నిలిచిందని వివరించారు.స్వాధిష్ఠాన అన్నదాన సేవా ట్రస్ట్ వారు భవిష్యత్తులో మరిన్ని సహాయ,సహకారాలు అందిస్తామని చైతన్య సేవా సంస్థకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో స్వాదిష్టాన అన్నదాన ట్రస్ట్ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ గురించి తెలియజేసి తీసుకువచ్చిన రీడో స్వచ్ఛంద సేవా సంస్థ ఐలా ఈశ్వరయ్య మరియు పసల చంద్రశేఖర్,స్వాధిష్ఠాన అన్నదాన ట్రస్ట్ విజయని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మరియు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ సంస్థ జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.తర్వాత సంస్థలోని చిన్నారులను ప్రేమగా పలకరించి వారికి కావలసిన విద్యాసామాగ్రిని మరియు పండ్లు,ఆహార పదార్థాలను స్వాధిష్ఠాన అన్నదానట్రస్ట్ యాజమాన్యం విజయ వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజమ్మాల్,కృష్ణ చరణ్,చైతన్య సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డికి ఘన సన్మానం

## - మరిన్ని పదవులు పొందాలి




వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని ఆ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. శనివారం ఆ పార్టీ శ్రేణులు దేశం వెంకట సుబ్బారెడ్డి, మల్లంగి భాస్కర్ రెడ్డి, చెంద్రాయుడు లు ఎమ్మెల్సీని కలిశారు. అనంతరం శాలువతో ఘనంగా సత్కరించారు. మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, ప్రజా సేవకు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందన్నారు. సిఎం చంద్రబాబుకు సారధ్యంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు

## - జనసేన నేత దాసరి రవిశంకర్




వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: గ్రామ స్వరాజ్యం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని జనసేన సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. క్షేత్రస్థాయి నుండి విప్లవాత్మక మార్పుతో ప్రతి గ్రామ పంచాయతీకీ స్వతంత్ర ప్రతిపత్తిని కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి రంజన్ సింగ్, ఏపి సిఎం చంద్రబాబు, డీసిఎం పవన్ కళ్యాణ్ సహాకారంతో స్థానిక స్వపరిపాలన వ్యవస్థ బలోపేతానికి కృషి జరుగుతోందన్నారు. అలాగే ఉపాధి హామీ పథకంలో గ్రామ సభలు, పల్లె పండుగలు, స్వచ్ఛ రథాలు తదితర కార్యక్రమాల ద్వారా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని అభిప్రాయపడ్డారు. అందుకు డీసిఎం, పిఆర్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ని అభినందించారు.

# విద్యార్థులకు పుస్తకాలను చేరువ చేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది

## –రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటేశ్వరరావు

విజయవాడ, (ప్రజా సీమ) ఏప్రిల్ 25 :గత 45 ఏళ్లుగా గ్రంథాలయాల పరిరక్షణకు, విద్యార్థులకు పుస్తకాలను చేరువ చేయడానికి ప్రభుత్వం తరపున ఎంతో కృషి జరుగుతుందని రాష్ట్ర గ్రంథాలయం సంస్థ అధ్యక్షుడు కోటేశ్వరరావు అన్నారు.ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయంలో ప్రఖ్యాత రచయిత, కృష్ణా జిల్లా రచయిత ల సంఘ అధ్యక్షుడు డాక్టర్ జీ. వీ. పూర్ణచంద్ గాధా శతి ' అనే పేరుతో పుస్తక పండుగ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇటీవల మంగళగిరిలో గ్రంథాలయాన్ని ఎ. సి. గదులతో అత్యంత ఆధునికరణ చేశామన్నారు. అదేవిధంగా ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేస్తామని ఈసందర్బంగా పేర్కొన్నారు. పాయకాపురం ప్రభుత్వ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ మహిళా విభాగపు రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి మాట్లాడుతూ ప్రఖ్యాత ఆంగ్ల రచయిత విలియం షేక్స్పియర్ జన్మదినం మరియు మరణ దినం ఒకే రోజైన ఏప్రిల్ 23 ను పుస్తక దినోత్సవంగా యునెస్కో ప్రకటించిందన్నారు. ఇది ఒక కారణమైతే 156 పుస్తకాల రచయితగా, ఆయుర్వేద డాక్టర్ గా రోజువారి ఆహారం గురించి నిరంతర పరిశోధకులు అయిన డాక్టర్ జి వి పూర్ణచంద్ పుట్టినరోజు కూడా పుస్తక పండుగ రోజే కావడం విశేషమన్నారు. పుస్తకం లేకపోతే సంస్కృతి, వారసత్వం ఒక తరం నుండి ఇంకొక తరానికి ప్రవహించే జ్ఞాన ప్రవాహం ఆగిపోతుందని అన్నారు. పూర్ణ చంద్ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసి, వారిని డాక్టర్ పామర్తి లీలావతి దుశ్శాలువా తో సత్కరించారు.

# మలేరియా నిర్మూలన దిశగా ప్రత్యేక చర్యలు

## - డిఎమ్ అండ్ హెచ్ఓ డాక్టర్ లక్ష్మీనరసయ్య వెల్లడి - వైద్యులు,వైద్య సిబ్బందిచే అవగాహన ర్యాలీ





మదనపల్లె (ప్రజా సీమ) : మలేరియా నిర్మూలన దిశగా ఇప్పుడు మనం సాధించగలం,ఇప్పుడు సాధించాలని అన్నమయ్య జిల్లా,మదనపల్లి డిఎమ్ హెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నరసయ్య అన్నారు.ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్బంగా అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లి లోని డిఎమ్ హెచ్ఓ కార్యాలయంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ మలేరియా జ్వరం ప్లేస్మోడియం అనే పరాన్న జీవి వల్ల వస్తుందని,ఈ పరాన్న జీవిని కలిగి ఉన్న ఆడ అనాఫీలస్ దోమ మనిషిని కుట్టినపుడు మానవ శరీరంలోకి ఈ పరాన్న జీవి ప్రవేశించి మలేరియా జ్వరాన్ని వచ్చేలా చేస్తుందని తెలిపారు.మలేరియా నిర్మూలనపై అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఆడ అనాఫైలిస్ దోమ మంచి నీటిలో పెరిగి మలేరియా వ్యాధిని వ్యాపింపజేస్తుంది.ఇందులో నాలుగు రకాలుంటాయని మొదటిది వైవాక్స్ మలేరియా,రెండోది పాల్సిఫారమ్ మూడవది ఓవల్,నాల్గవ రకం మలేరిఏ. పాలసిపెరం ఇది అత్యంత ప్రమాదకరం,దీని బారిన పడినవారు చలిజ్వరము,తలనొప్పి,ఒళ్ళునొప్పులు,తీవ్రంగా వణకడము,కండరాల బలహీనత,ఛాతిలో నొప్పిగా ఉండడము,దగ్గు,చెమటలు పట్టడము,వాంతులు విరేచనాలు,నీరసంగా ఉండడము,ఆయాసం లాంటివి రావడము లాంటి లక్షణాలతో బాధపడుతారని,గర్భినీల్లో,చిన్న పిల్లలు ఈ వ్యాధి తీవ్రతకు ఎక్కువగా గురవుతారని తెలిపారు.ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని,దోమతెరలు వాడుకొనుట ద్వారా మలేరియా,డేంగి,చికున్ గున్యా,మెదడువాపు,బోదకాలు,జీకా వైరస్ తదితర వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందవచ్చునని తెలిపారు.అనంతరం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ నినాదాలు చేయిస్తూ ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి మధుసూదన్ రెడ్డి,పర్యవేక్షకులు దేవేంద్ర,మలేరియా సబ్ యూనిట్ అధికారి ఖలీల్,హెల్త్ అసిస్టెంట్ గంగయ్య గౌడ,సురేంద్ర,దివాకర్,కిరణ్,ఏ.ఎన్.ఎంలు,ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన అక్షర ఉత్సవ్ సంబరాలు

## - ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

## - ధాత్రి పాండేషన్ సేవలు అద్భుతమని కితాబు











మదనపల్లె (ప్రజా సీమ) : ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి 26 అక్షరధాత్రి ఉచిత ట్యూషన్ సెంటర్లలో చదువుకునే నిరుపేద మరియు పేద విద్యార్థులందరూ ప్రతి సంవత్సరం జరుపుకునే ఉత్సవమే అక్షర ఉత్సవ్ కార్యక్రమం.శనివారం పట్టణంలోని శ్రీకృష్ణ కళ్యాణ మండపం నందు 2026 అక్షర్ ఉత్సవ్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా విచ్చేసి ధాత్రి ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివని,అందులో అక్షరధాత్రి స్టడీ సెంటర్ల ద్వారా చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు ఎంతో విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తున్నారని,నేనుకూడ గతంలో స్వయంగా కొన్ని అక్షరధాత్రి స్టడీ సెంటర్లను విజిట్ చేశానని,అక్షరధాత్రి స్టడీ సెంటర్లలో పాఠాలు చెప్పే టీచర్లందరూ ఎంతో విలువలతో విద్యాబోధన చేస్తున్నారని,ధాత్రి ఫౌండేషన్ ద్వారా నిర్వహించబడుతున్న ధాత్రీ ఆనంద నిలయానికి త్వరలో స్థలాన్ని మంజూరు చేస్తామన్నారు.అదేవిధంగా చక్రపాణి,డాక్టర్ స్వాతి,ధాత్రి బృందం చేస్తున్న మంచి కార్యక్రమాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ ఐల ఈశ్వరయ్య విద్యార్థిని విద్యార్థులకు ముందుకు వెళ్లడానికి ఉన్నత మార్గాలను కెరీర్ గైడెన్స్ అందజేశారు.ఏపిసి డాక్టర్ అనురాధ విచ్చేసి ధాత్రి ఫౌండేషన్ ద్వారా చేస్తున్న ఈ అక్షర ఉత్సవం ఎంతో మందికి ఆదర్శనీయం తాను కూడా ధాత్రి సంస్థకి సహాయ,సహకారాలను అందిస్తానని తెలియజేశారు.రిటైర్డ్ ఎంఈఓ పోతబోలు రెడ్డెప్ప పిల్లల చేస్తున్న నాటికలను,కల్చరల్ ప్రోగ్రామ్స్ కి స్పందిస్తూ పిల్లలు నేడు ఏదైనా సులువుగా నేర్చుకోగలరని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ అని,స్క్రిప్ట్ డైరెక్టర్ లేకపోయినా పిల్లలు ఇంత చక్కగా నాటికలను ప్రదర్శిస్తున్నారంటే ఎంతో అభినందనీయమని అక్షరధాత్రి పిల్లల్ని అభినందించారు.ముని గోపాలకృష్ణ ధాత్రి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.యువతేజం ట్రస్ట్ డాక్టర్ కరీముల్లా విద్యా సామాగ్రిని అక్షరధాత్రి పిల్లలకు ట్రస్ట్ ద్వారా కొంత సహకరిస్తానని తెలియజేశారు.కేజీఎన్ కూరగాయల మండి యజమాని దాదాపీర్ ఆనందనిలయానికి ఉచితంగా కూరగాయలను అందజేస్తానని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో వెయ్యి మంది అక్షరధాత్రి విద్యార్థినీ విద్యార్థులు,ఆనంద నిలయం వృద్ధులు,క్రికెట్ ఆర్మీ రామమూర్తి,దివ్యాంగ సేవ కేంద్రం మునిలక్ష్మి,స్వేచ్ఛ లక్ష్మి, చైతన్య స్వచ్ఛంద సంస్థ కవితా రాణి,వివేకానంద ఫౌండేషన్ భాను ప్రకాష్,విశిష్ట నేచర్ క్యూర్ హాస్పిటల్ డాక్టర్ బ్రహ్మ కుమార్,అరుణ,రిటైర్డ్ ఆర్మీ సోల్జర్ బాల నారాయణ,రాజేశ్వరి,వైద్యం వైదేహి,ఏఎస్ఐ రామమూర్తి,ధాత్రి ప్రాజెక్టు డైరెక్టర్ వినీత మరియు 30 మంది ధాత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవం

గుడివాడ,ఏప్రిల్25(ప్రజా సీమ): గుడివాడలోని అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో "అంతర్జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవం"ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ఆంగ్ల భాషకు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ, విద్య, ఉపాధి, సమాచార మార్పిడి రంగాలలో ఆంగ్ల భాష కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆంగ్ల భాష ప్రపంచంలోని వివిధ దేశాల ప్రజలను ఒకటిగా కలిపే సాధనంగా నిలుస్తోందని, ఉన్నత విద్యా అవకాశాలు మరియు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను పొందడంలో ఇది ప్రధాన పాత్ర వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులలో భాషా నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు రూపొందించిన కరపత్రికను ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థుల కోసం వివిధ ప్రసంగ పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆంగ్ల విభాగాన్ని అ పి నంద, విద్యార్థులు సమర్థమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు, పాలకవర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఆంగ్ల అధ్యాపకులు సి. హెచ్. ప్రకాష్, ఎ. సుకీలతో పాటు విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# 30 రోజులు దీనియాత్ ఫ్రీ సమ్మర్ కోర్సులు





కడప ఏప్రిల్ 25 (ప్రజా సీమ) : కడప పరిధిలోని అక్కాయపల్లె సన్నపు బట్టల ప్రాంతంలో ఉన్న మహమ్మదియా మసీదు కమీటీ ఆధ్వర్యంలో గత సంవత్సరంలాగె ఈ సంవత్సరం కూడా ఈ నెల 27 తేదీ నుంచి మే 27 తేదీ వరకు 30 రోజుల పాటు దీనియాత్( ధార్మిక విద్య ) ఫ్రీ సమ్మర్ కోర్సులు నిర్వహిస్తున్న ట్లు కన్వీనర్ మగ్బుల్ అహ్మద్ తెలిపారు. మసీదు కమిటీ అధ్యక్షులు కరీముల్లా మాట్లాడుతూ 7వ తరగతి నుంచి డిగ్రీ వరకు ప్రతి రోజూ ఉదయం 9 నుండి 11వరకు సాయంత్రం 6 నుండి 8 వరకు 4 తరగతి నుంచి 6 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచిత ధార్మిక విద్య తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. మసీదు కమిటీ కార్యదర్శి సుభాన్ భాయ్, మత గురువు మహమ్మద్ జలీల్ ఆ ప్రాంతంలో ఇంటింటా ప్రచారం చేసినట్లు తెలిపారు.

# అప్పుడు బూతులు- ఇప్పుడు భజన

### - వైసీపీ మాజీ మంత్రి లో మార్పు - ఆశ్చర్యానికి గురవుతున్న జనసేన పార్టీ నాయకులు

వేంపల్లి, ఏప్రిల్ :25 (ప్రజా సీమ) : జనసేన పార్టీపులివెందుల ఇంచార్జ్ డాక్టర్ హరీష్ పర్యవేక్షణలో ఈ వైసీపీ మాజీ మంత్రి లో వస్తున్న మార్పులపై జనసేన పార్టీ వేంపల్లి మండల నాయకులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. జనసేన పార్టీ వేంపల్లి మండల నాయకులు గోసుల ఆంజనేయులు మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఇష్టం వచ్చినట్టు తిట్టిన మాజీ మంత్రి వైఖరిలో ఇప్పుడు మార్పు వచ్చింది అని అన్నారు. అప్పట్లో జగన్ అండ చూసుకొని జనసేనా ని పై నోరు పారేసుకున్న ఆ నేత ఇప్పుడు పవన్ కళ్యాణ్ పై ఈగ వాలిన స్పందిస్తున్నారు. అప్పట్లో పవన్ వ్యక్తిగత జీవితాల్లోకి దూరి మాటల తూటాలు పేల్చిన ఆ మాజీ మంత్రి గతంలో తొందరపడ్డానని ఇప్పుడు పశ్చాతాపబడుతున్నాడు. ఫ్యాన్ పార్టీకి పవర్ పోయిన తర్వాత పవర్ స్టార్ పవన్ అంటే ఏంటో అర్థమైందా,డిప్యూటీ సీఎం కాలికి ముల్లు తగిలిన ఆ మాజీమంత్రి తట్టుకోలేక పోతున్నాడా, ఆ మాజీ మంత్రి ఇటీవల పవన్ పై అంతులేని ప్రేమ వలకబోయడానికి కార ణంఏంటి, జగన్ మావి గన్ వంటి తలతిక్కల వ్యవహారంతో వైసీపీ కి భవిష్యత్తు లేదని పార్టీ మారే ఆలో చనలో ఉ న్నారా, లేక ఇంకే మైనా రీజన్ ఉందా అని




అయోమయంలో ఉన్నామని ఆయన మాట్లాడారు. అతను ఎవరో కాదు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ రెడ్డి అని విశాఖ రాజకీయ వర్గాల్లో సమాచారం. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి, దేవా, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరికోట కళ్లతో వెలుగులోకి అరణ్య దోపిడి

### -చత్తీస్గఢ్ ఉదంతి సీతానది అటవీ ఆక్రమణ గుట్టు బయటపడింది
### -ఉపగ్రహ విశ్లేషణతో 106 హెక్టార్ల నష్టం, లక్ష చెట్ల నరికివేత వెల్లడి
### -ఇస్రో డేటా ఆధారంగా వెలుగుచూసిన పర్యావరణ విధ్వంసం, దర్యాప్తు ముమ్మరం





తిరుపతి సూళ్లూరుపేట, ఏప్రిల్ 25 (ప్రజా సీమ): తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలంలోని శ్రీహరికోట కేంద్రంగా పనిచేస్తున్న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఉపగ్రహ వ్యవస్థలు అంతరిక్ష పరిశోధనలతో పాటు భూభాగంపై జరుగుతున్న అటవీ ఆక్రమణల నిజాలను కూడా వెలుగులోకి తెస్తున్న నేపథ్యంలో, తాజా ఉపగ్రహ విశ్లేషణలో చత్తీస్ గఢ్ రాష్ట్రం గరియాబంద్ జిల్లాలోని ఉదంతి సీతానది పులుల అభయారణ్యంలో విస్తారమైన అటవీ విధ్వంసం బయటపడింది, శ్రీహరికోట నుంచి అందిన కార్టోశాట్ ఉపగ్రహ చిత్రాలు మరియు డ్రోన్ సర్వే డేటా ఆధారంగా 2008, 2010, 2012, 2022 సంవత్సరాల చిత్రాల సమగ్ర పోలికలో దాదాపు 106 హెక్టార్లు అంటే 265 ఎకరాల సంరక్షిత అటవీ భూమి ఆక్రమణకు గురైందని, సుమారు ఒక లక్ష చెట్లు అక్రమంగా నరికివేయబడ్డాయని అధికారులు నిర్ధారించారు, పది సెంటీమీటర్ల స్థాయి స్పష్టతతో తీసిన చిత్రాలు చెట్ల నరికివేత, చెట్ల అవశేషాలు, వ్యవసాయ భూముల విస్తరణను స్పష్టంగా చూపించాయి, జైత్పురి గ్రామానికి చెందిన 166 మంది తమకు రెవెన్యూ భూములు ఉన్నప్పటికీ అటవీ భూమిని ఆక్రమించి సాగు చేస్తున్నట్లు గుర్తించగా ప్రాథమిక కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు, త్వరలోనే ఖాళీ చేయింపు చర్యలు చేపట్టనున్నట్లు అటవీ శాఖ వెల్లడించింది. అనంతరం భూగర్భజల సంరక్షణతో పాటు భారీ వృక్షారోపణ ద్వారా దెబ్బతిన్న అటవీ ప్రాంత పునరుద్ధరణకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి, ఉప సంచాలకుడు వరుణ్ జైన్ నేతృత్వంలోని బృందం స్థల పరిశీలనలో చెట్ల మిగులు లెక్కింపు చేపట్టగా కొన్ని ప్రాంతాల్లో ఆధారాలను చెరిపివేయడానికి చెట్ల అవశేషాలను కాల్చివేసినట్లు, అలాగే కొత్తగా చెట్ల నరికివేత మరియు చెట్ల తొక్క తొలగించి చంపే చర్యలు కొనసాగుతున్నట్లు బయటపడింది. 2011లో 45 హెక్టార్లుగా ఉన్న ఆక్రమణ విస్తీర్ణం దశాబ్ద కాలంలో 106 హెక్టార్లకు పెరగడం, కొన్ని ప్రాంతాల్లో హెక్టారుకు వెయ్యి చెట్ల సాంద్రత కేవలం 25 నుంచి 50 చెట్లకు పడిపోవడం వ్యవస్థబద్ధ అటవీ విధ్వంసాన్ని స్పష్టంగా చూపిస్తోంది, మహానది పరివాహక ప్రాంతంలో భాగమైన ఈ అటవీ మండలం పులులు, ఏనుగులు, చిరుతలకు కీలక నివాసంగా ఉండటంతో ఈ విధ్వంసం పర్యావరణ సమతౌల్యాన్ని తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గత మూడు సంవత్సరాల్లో 850 హెక్టార్లలో ఆక్రమణలను తొలగించి 600 మందికి పైగా అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నవారిని అరెస్టు చేసినట్లు అటవీ శాఖ వెల్లడించగా, వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కఠిన శిక్షలు విధించే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు. ఇదే తరహా కేసుల్లో గతంలో విచారణ ఆలస్యం కారణంగా నిందితులు విముక్తి పొందడం, అనంతరం మళ్లీ ఆక్రమణలు విస్తరించడం కూడా నమోదు అయింది.






# ఉపరాష్ట్రపతి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### -- తిరుచానూరులో అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

తిరుపతి, ఏప్రిల్ 25 (ప్రజా సీమ): భారత ఉపరాష్ట్రపతి సీపీ.రాధాకృష్ణన్ ఈ నెల 27 మరియు 28 తేదీలలో తిరుపతి, తిరుమల పర్యటనకు రానున్న నేపథ్యంలో అధికారులు ముందస్తు భద్రతా ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శనివారం తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం వద్ద ఉన్నతాధికారులు విస్తృతంగా పర్యటించి ఏర్పాట్లను సమీక్షించారు. ?ఏర్పాట్ల పరిశీలన: జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, డీఆర్‌ఓ జి.నరసింహులు, ఉపరాష్ట్రపతి కార్యాలయ అధికారులు కలిసి ఆలయ ప్రాంగణం, ప్రవేశ మార్గాలు మరియు వివిఐపి భద్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా ప్రోటోకాల్, భద్రతా నియమాలపై అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.

కాన్వాయ్ కదలికలు, భక్తులకు ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. పర్యటనలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా పోలీస్, రెవెన్యూ, ఆలయ అధికారుల మధ్య పూర్తి సమన్వయం ఉండాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి కార్యాలయ అధికారులతో పాటు స్థానిక పోలీస్ అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మిట్స్ వర్సిటీ విద్యార్థులు మైక్రోసాఫ్ట్ కంపెనీ సందర్శన






మదనపల్లె ఏప్రిల్ 25, (ప్రజా సీమ): మదనపల్లె సమీపం లో గల (మదనపల్లి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు, అధ్యాపకుల బృందం కలిసి ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా బెంగళూరులోని ప్రతిష్టాత్మక ఐటి సంస్థ మైక్రోసాఫ్ట్ కంపెనీని సందర్శించారు. విద్యార్థులకు పరిశ్రమ లోని ప్రత్యక్ష అనుభవం, ఆధునిక పరిశోధనలపై అవగాహన కల్పించడం ఈ విజిట్ ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు. ఈ సందర్శనలో కంపెనీ ప్రతినిధులు ఆశ హెుళ్ళ, అఖిల్ విద్యార్థులకు ఏజెంటిక్ ఏఐ అంటే ఏమిటి, అది ఎలా పనిచేస్తుందనే అంశాలను సులభంగా వివరించారు. స్వయం చాలకంగా నిర్ణయాలు తీసుకునే ఏఐ వ్యవస్థలు ఎలా పనిచేస్తాయో, వాటిని వాస్తవ జీవితంలో ఎలా ఉపయోగించ వచ్చో తెలియ జేశారు. అదేవిధంగా కృత్రిమ మేధస్సు, క్లౌడ్ టెక్నాలజీలు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల పై అవగాహనాత్మక, ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు.

అలాగే మైక్రోసాఫ్ట్ సంస్థలో కొనసాగు తున్న పరిశోధనలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, బిగ్ డేటా అనలిటిక్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, క్వాంటం కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో విస్తృత స్థాయిలో పరిశోధనలు జరుగు తున్నాయని తెలిపారు. విద్యార్థులు జెనరేటివ్ ఏఐ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన పెంపొందించుకుని భవిష్యత్తు కెరీర్‌కు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసు కోవడం ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జెనిఫర్, జె. విశ్వ నాథ్ ల అధ్యాపక బృందం, 50 విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ





నెల్లూరు ఏప్రిల్ 25(ప్రజా సీమ)గిద్దలూరు మేజర్ పంచాయితీలో ఎక్కువగా రెవెన్యూ సమస్యలు న్నాయని, అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరిం చాలని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామక్రిష్ణ ఆదేశించారు, సైదాపురం మండలం గిద్దలూరు గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా దర్బార్ లో పాల్గొన్న ఆయన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. సైదాపురం మండలం గిద్దలూరు గ్రామంలో సొసైటీ మాజీ చైర్మన్ పాములూరు శ్రీనివాసులు నాయుడు అద్వర్యంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామక్రిష్ణ.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో 55 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిటీ భవనం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం కింద 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం రాజు, సైదాపురం సొసైటీ అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు, డి.సి.ఎం.ఎస్ చైర్మన్ గంగోటి నాగేశ్వర రావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి ఆయన ఆర్జీలు స్వీకరించారు.బాధితుల సమస్యలను ఆలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామక్రిష్ణ మాట్లాడుతూ..సైదాపురం నుండి దేగపూడి వరకు సింగల్ రోడ్లు వేసేందుకు తారుకు 45 లక్షలు డిపాజిట్ చేశారన్నారు. తారు దొరకడం లేదని, అందుకే రోడ్లు వేయలేదని సంబందిత కాంట్రాక్టర్ చెప్పారని తెలిపారు.గిద్దలూరు పంచాయితీకి రెండు కోట్లా 95 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన వివరించారు.ఇంకా పలువురు మాట్లాడారు. సొసైటీ డైరెక్టర్ రాఘవ రెడ్డి,కెపి రాజు,సొసైటీ మాజీ అద్యక్షుడు కర్ణం శ్రీనివాసులు నాయుడు,మాజీ సర్పంచి నరస రాజు,రాఘవ రెడ్డి,రామయ్య, రామక్రిష్ణా రెడ్డి, వెంగల్ రెడ్డి,సురేంద్ర, వెంకట క్రిష్ణం రాజు,భాస్కర్ నాయుడు, ఎంపిడివో రామ్మోహన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం

## అరటి తొక్కను పారేస్తున్నారా? ఈ అద్భుత ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదలరు!



పేదవాడి అమృతంగా అరటిపండును చెబుతారు. తక్కువ ధరలో అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉండే అరటిపండు మన ఆరోగ్యానికి చేసే మేలు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే సాధారణంగా మనం అరటికాయను తినేసి దాని తొక్కను పడేస్తుంటాం. దాదాపు అందరూ చేసే పనే ఇది. కానీ, మీరు పనికిరానిదిగా భావించి పారేస్తున్న ఆ తొక్కలో ఎన్నో ఆరోగ్య రహస్యాలు, సౌందర్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని మీకు తెలుసా? ఆయుర్వేదం నుంచి ఆధునిక శాస్త్రవేత్తల వరకు అరటి తొక్కలోని ఔషధ గుణాలను గుర్తించారు. పోషకాల గని అరటి తొక్క అరటి తొక్క ఒక పోషకాల గని. ఇందులో ఫైబర్, పొటాషియం, విటమిన్ %దీ%6, విటమిన్ %జ%, మెగ్నీషియం, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ కలిసి మన శరీరాన్ని ఒక కవచంలా కాపాడతాయి. జీర్ణవ్యవస్థను పటిష్టం చేయడం నుంచి రక్తపోటుని అదుపులో ఉంచడం, రోగనిరోధక శక్తిని పెంచడం దాకా అరటి తొక్క కీలక పాత్ర పోషిస్తుంది.

ఆరోగ్యానికి అండగా గుండెకు రక్షణ: అరటి తొక్కలో ఉండే కరిగే ఫైబర్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (%ూణూ%) లెవల్స్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. మీ గుండె పదికాలాల పాటు పదిలంగా ఉండాలంటే అరటి తొక్కను మీ ఆహారంలో చేర్చుకోవడం గురించి ఆలోచించవచ్చు. షుగర్ పేషెంట్లకు వరం: అరటి తొక్కలోని ఫైబర్, రక్తంలోకి చక్కెర శోషణ ప్రక్రియను నెమ్మదింపజేస్తుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ సడెన్ గా పెరగకుండా నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇది షుగర్ పేషెంట్లకు చాలా ప్రయోజనకరం. బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గాలనుకునే వారికి అరటి తొక్క మేలు చేస్తుంది. ఇందులో అధికంగా ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను ఎక్కువసేపు కలిగిస్తుంది. ఇది అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది, జీవక్రియ రేటును పెంచి, శరీరంలో కొవ్వు కరిగే ప్రక్రియను వేగవంతం చేస్తుంది.

అందాన్ని ఇనుమడింపజేస్తుంది కేవలం ఆరోగ్యానికే కాదు మీ అందాన్ని రెట్టింపు చేయడంలో కూడా అరటి తొక్క ముందుంటుంది. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చర్మానికి, జుట్టుకు అద్భుతంగా పనిచేస్తాయి. అరటి తొక్క లోపలి భాగాన్ని ముఖంపై సున్నితంగా రుద్దడం వల్ల మొటిమలు, మచ్చలు, నల్లటి వలయాలు తగ్గుముఖం పడతాయి. తొక్కను మెత్తగా పేస్ట్ చేసి జుట్టుకు పట్టిస్తే చుండ్రు సమస్య దూరమై, జుట్టు రాలడం కూడా తగ్గుతుంది. ఎలా తినాలి? అయితే అరటి తొక్కను నేరుగా తినకూడదు. దానిపై పురుగుమందుల అవశేషాలు, మైనపు పూతలు ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి ఉపయోగించే ముందు తొక్కను గోరువెచ్చని ఉప్పు నీటిలో శుభ్రంగా కడగాలి. తర్వాత కొన్ని నిమిషాల పాటు ఉడికించడం లేదా ఆవిరిపై ఉంచడం వల్ల అది మెత్తబడి, చేదుదనం తగ్గుతుంది. ఈ ఉడికించిన తొక్కను మీరు స్మూతీలలో, కూరలలో, చట్నీలలో లేదా టీ రూపంలో కూడా తీసుకోవచ్చు.


## నవరాత్రి స్పెషల్..10 నిమిషాల్లో అమ్మవారికి ప్రీతికరమైన బాదం మఖానా ఖీర్..

ఈ ఏడాది అక్టోబర్ 2న దసరా పండుగను సెలబ్రేట్ చేసుకుంటారు. దసరా పండుగలో మొదటి తొమ్మిది రోజులను నవరాత్రులు అంటారు. ఈ తొమ్మిది రోజులు దుర్గాదేవి తొమ్మిది రూపాలను (శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిధాత్రి) అలంకరించి పూజిస్తారు. ఈ ఏడాది దేవీ శరన్నవరాత్రులు ఎంతో శుభప్రదమైన రోజుల్లో ప్రారంభం కానున్నాయి. శరన్నవరాత్రులు 22 సెప్టెంబర్ 2025, సోమవారం నుంచి ప్రారంభమై.. 30 సెప్టెంబర్ 2025, మంగళవారం వరకు జరుగుతాయి. శరన్నవరాత్రి ఉత్సవాల శోభ దేశమంతటా వెల్లివిరుస్తోంది. తొమ్మిది రోజుల పాటు దుర్గామాతను నవ రూపాల్లో ఆరాధిస్తూ, ప్రతి ఇల్లూ భక్తిశ్రద్ధలతో నిండిపోతుంది. ఈ పవిత్రమైన రోజుల్లో ఉపవాస దీక్ష చేపట్టడం ఒక ముఖ్యమైన సంప్రదాయం. అయితే ఉపవాసం అంటే కేవలం ఆహారం మానెయ్యడమే కాదు, అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలు సమర్పించి, వాటిని ప్రసాదంగా స్వీకరించడం కూడా అందులో భాగమే. ఉపవాస సమయంలో ఏం తినాలి, అమ్మవారికి తేలికగా ఏం నైవేద్యం పెట్టాలి అని ఆలోచిస్తున్నారా? అయితే బాదం మఖానా ఖీర్ చేయండి. ఇది కేవలం 10-15 నిమిషాల్లో సిద్ధమైపోతుంది. ఇది దుర్గాదేవికి అత్యంత ప్రీతికరమైన నైవేద్యాలలో ఒకటిగా భావిస్తారు. ఈ ఖీర్ రుచికి అమోఘంగా ఉండటమే కాకుండా, ఉపవాస సమయంలో శరీరానికి కావలసిన శక్తిని కూడా అందిస్తుంది. బాదం మఖానా ఖీర్ ఎలా చేసుకోవాలో ఇక్కడ చూడండి.



కావాల్సిన పదార్థాలు -పాలు (చిక్కటివి) - అర లీటరు -తామర గింజలు (మఖానా) - ఒక కప్పు -బాదం పప్పులు - 15-20 -నెయ్యి - ఒక టేబుల్ స్పూన్ -పంచదార - మీ రుచికి సరిపడా - కుంకుమ పువ్వు - చిటికెడు -యాలకుల పొడి - అర టీస్పూన్.

తయారీ విధానం -ముందుగా మందపాటి అడుగున్న బాండీలిలో నెయ్యి వేసి వేడిచేయాలి. నెయ్యి కరిగాక మఖానా, బాదం పప్పులు వేసి అవి బంగారు వర్ణంలోకి మారి, కమ్మటి వాసన వచ్చేవరకు సన్నని మంటపై వేయించుకోవాలి. వాటిని ఒక ప్లేట్‌లోకి తీసుకుని చల్లారనివ్వాలి.-ఇప్పుడు అదే బాండీలిలో పాలు పోసి అందులో కుంకుమపువ్వు రేకులు వేసి మరిగించాలి. పాలు ఒక పొంగు వచ్చాక, మంట




తగ్గించి, అడుగంటకుండా గరిటెతో కలుపుతూ ఉండాలి. పాలు కొద్దిగా చిక్కబడుతున్నప్పుడు, అందులో పంచదార వేసి పూర్తిగా కరిగే వరకు కలపాలి. తర్వాత వేయించి పెట్టుకున్న మఖానా, బాదం పలుకులను పాలలో వేయాలి. మఖానా మెత్తబడి, పాలు మరింత చిక్కగా అయ్యేంత వరకు సుమారు 5-7 నిమిషాలు ఉడికించాలి. చివరగా యాలకుల పొడి వేసి బాగా కలిపి స్టవ్ ఆఫ్ చేయాలి. అంతే నోరూరించే వేడివేడి బాదం మఖానా ఖీర్ రెడీ.దీనిపై సన్నగా తరిగినబాదం,పిస్తా పలుకుల తో అలంకరించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించండి. -ఈ ఖీర్ ను వేడిగా లేదా చల్లగా ఎలా తీసుకున్నా అద్భుతంగా ఉంటుంది.

## నోరూరించే వైట్ మటన్ కుర్మా.. పూరీ,చపాతీలోకి అబ్బో కేక అంతే..



వీకెండ్ వస్తే చాలు చాలా ఇళ్లలో మటన్ ఘుమఘుమలు మొదలవుతాయి. అయితే ఎప్పుడూ చేసుకునే రొటీన్ మటన్ కూరతో విసుగొచ్చిందా? ఈసారి మీ రుచిని ఒక మెట్టు పైకి తీసుకెళ్లే సరికొత్త వంటకాన్ని ప్రయత్నించాలనుకుంటున్నారా? అయితే రెస్టారెంట్ స్టైల్ లో ఉండే వైట్ మటన్ కుర్మా ఓ సారి ట్రై చేసి చూడండి. మసాలాలు, జీడిపప్పు, బాదంల క్రీమీ టెక్స్చర్ తో, మృదువుగా ఉడికిన మటన్ ముక్కలతో ఈ కుర్మా రుచి అమోఘం. దీని తయారీ కూడా చాలా సులభం. వేడివేడి నాన్ లు, చపాతీలు, పుల్కాలు,పూరీ, బిర్యానీతో దీనిని తింటుంటే ఆ అనుభూతి మాటల్లో చెప్పలేనిది. రెస్టారెంట్ స్టైల్ లో వైట్ మటన్ కుర్మా ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

**కావలసిన పదార్థాలు మటన్ ఉడికించడానికి: -మటన్:** అర కిలో -అనాసపువ్వు: 1 -దాల్చిన చెక్క: 1 అంగుళం ముక్క -జాపత్రి: కొద్దిగా -పచ్చిమిర్చి: 1 -అల్లం వెల్లుల్లి పేస్ట్: అర టేబుల్ స్పూన్ -నీరు: తగినంత మసాలా పేస్ట్ కోసం: -నూనె: 3 టేబుల్ స్పూన్లు -ఉల్లిపాయలు: 2 -జీడిపప్పు: 20 -బాదం: 10 -ధనియాల పొడి: పావు టేబుల్ స్పూన్ -పచ్చిమిర్చి: 2 -పాలు: 100 మి.లీ -గట్టి పెరుగు: 2 టేబుల్ స్పూన్లు కుర్మా తయారీకి: -: 3 టేబుల్ స్పూన్లు -బిర్యానీ ఆకులు: 2 -దాల్చిన చెక్క: 2 చిన్న ముక్కలు -లవంగాలు: 5 -కసూరి మేతి: కొద్దిగా -అల్లం వెల్లుల్లి పేస్ట్: 1 టేబుల్ స్పూన్ -గట్టి పెరుగు: 100 మి.లీ -పాలు: 100 మి.లీ -మిరియాల పొడి: అర టేబుల్ స్పూన్ -నిమ్మరసం: సగం చెక్క -ఉప్పు: రుచికి సరిపడా -కొత్తిమీర, పుదీనా: కొద్దిగా (సన్నగా తరిగినవి).

తయారీ విధానం -ముందుగా శుభ్రం చేసుకున్న మటన్ ను ప్రెషర్ కుక్కర్ లో వేయండి. అందులోనే అనాసపువ్వు, దాల్చిన చెక్క, జాపత్రి, పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి ముక్కలు మునిగే వరకు నీరు పోసి 8-10 విజిల్స్ వచ్చేదాకా ఉడికించి పక్కన పెట్టుకోండి. -ఇప్పుడు మసాలా పేస్ట్ కోసం బాండీలో నూనె వేడి చేసి ఉల్లిపాయ ముక్కలు వేసి అవి బంగారు రంగులోకి మారే వరకు వేయించి, చల్లారనివ్వండి.-చల్లారిన ఉల్లిపాయలను మిక్సీ జార్ లో వేసి, జీడిపప్పు, బాదం, ధనియాల పొడి, పచ్చిమిర్చి, పాలు, పెరుగు వేసి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేసుకోండి. -ఇప్పుడు కుర్మా కోసం మరో మందపాటి గిన్నెలో నూనె వేడి చేసి బిర్యానీ ఆకులు, దాల్చిన చెక్క, లవంగాలు వేసి చిటపటలాడనివ్వండి. కసూరి మేతిని కూడా నలిపి వేసి వేయించండి. తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించి 100 మి.లీ పెరుగు వేసి నూనె పైకి తేలేదాకా కలపండి. -ఇప్పుడు ఉడికించిన మటన్ ను నీళ్లతో సహా అందులో వేసి గ్రైండ్ చేసుకున్న మసాలా పేస్ట్, మిగిలిన పాలు, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. -గిన్నెపై మూత పెట్టి సన్నని మంట మీద 15-20 నిమిషాలు లేదా గ్రేవీ చిక్కబడి నూనె పైకి తేలే వరకు ఉడికించండి. -చివరగా మిరియాల పొడి, తరిగిన కొత్తిమీర, పుదీనా, నిమ్మరసం వేసి బాగా కలిపి స్టవ్ ఆఫ్ చేయండి. అంతే నోరూరించే క్రీమీ వైట్ మటన్ కుర్మా రెడీ.

## ఉడుపి హొటల్ స్పెషల్..కమ్మనైన,కారమైన తన్నీ చట్నీ.. ఇంట్లోనే ఎలా చేసుకోవాలంటే

రోజూ ఉదయాన్నే చేసే ఇడ్లీకి ఎప్పుడూ ఒకేరకమైన కొబ్బరి చట్నీ చేసి విసుగు చెందారా? మీ కుటుంబ సభ్యులు కూడా కొత్త రుచి కోసం ఎదురుచూస్తున్నారా? అయితే ఈసారి మీ వంటగదిలో ఓ చిన్న మ్యాజిక్ చేసి, కర్ణాటకలోని ప్రసిద్ధ ఉడుపి హొటళ్లలో వడ్డించే అసలైన తన్నీ చట్నీని ప్రయత్నించండి. దీనిని నీరు చట్నీ అని మనం పిలుస్తుంటాం.



తన్నీ అంటే నీళ్లు. పేరుకు తగ్గట్టే ఈ చట్నీ కాస్త పల్చగా, కమ్మటి కొబ్బరి రుచితో, పచ్చిమిర్చి ఘాటుతో, నోరూరించే తాళింపు సువాసనతో అద్భుతంగా ఉంటుంది. ఈ చట్నీ ఒక్కసారి రుచి చూశారంటే మామూలుగా తినే ఇడ్లీల కన్నా కచ్చితంగా రెండు ఎక్కువ తింటారు. అంతటి రుచి దీని సొంతం. ఆ ఘుమఘుమలాడే చట్నీ ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

కావలసిన పదార్థాలు నూనె - 1 టేబుల్ స్పూన్ పచ్చిమిర్చి - 6 (మీ కారానికి తగినట్టు) కరివేపాకు - ఒక రెమ్మ జీడిపప్పు - 2 టేబుల్ స్పూన్లు వేరుశనగపప్పు - 2 టేబుల్ స్పూన్లు పచ్చి కొబ్బరి తురుము - అర కప్పు అల్లం - అర అంగుళం ముక్క చింతపండు - చిన్న నిమ్మకాయంత ఉప్పు - రుచికి సరిపడా కొత్తిమీర - కొద్దిగా నీరు - అవసరమైనంత తాళింపు కోసం: కొబ్బరి నూనె - 2 టేబుల్ స్పూన్లు ఆవాలు - 1 టీస్పూన్ మినప్పప్పు - 1 టీస్పూన్ జీలకర్ర - పావు టీస్పూన్ కరివేపాకు - ఒక రెమ్మ ఎండు మిర్చి - 1.

తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద బాండీ పెట్టి నూనె వేసి వేడి చేయండి. నూనె వేడెక్కాక పచ్చిమిర్చి, కరివేపాకు వేసి చిటపటలాడే వరకు వేయించాలి.-ఇప్పుడు అందులోనే జీడిపప్పు, వేరుశనగపప్పు వేసి మంచి సువాసన వస్తూ దోరగా బంగారు రంగులోకి మారే వరకు వేయించి, స్టవ్ ఆపి చల్లారనివ్వాలి. -చల్లారిన ఈ మిశ్రమాన్ని ఒక మిక్సీ జార్ లోకి తీసుకోండి. దానికి పచ్చి కొబ్బరి తురుము, అల్లం ముక్క, చింతపండు, రుచికి సరిపడా ఉప్పు, తాజా కొత్తిమీర జోడించండి. కొద్దిగా నీళ్లు పోసి మెత్తని ముద్దలా రుబ్బుకోవాలి. -ఇప్పుడు ఈ రుబ్బిన చట్నీని ఒక గిన్నెలోకి మార్చి సుమారు ఒక కప్పు నీళ్లు పోసి బాగా కలపాలి. ఈ చట్నీ ప్రత్యేకతే దాని పల్చటిదనం, కాబట్టి జారుగా ఉండేలా చూసుకోండి.

-చివరిగా తాళింపు కోసం చిన్న పాన్ లో కొబ్బరి నూనె వేడి చేసి ఆవాలు, మినప్పప్పు, జీలకర్ర వేసి చిటపటలాడనివ్వండి. ఆ తర్వాత ఎండుమిర్చి, కరివేపాకు వేసి వేయించి, ఈ ఘుమఘుమలాడే తాళింపును చట్నీపై వేసి కలపండి. అంతే కమ్మనైన, కారమైన ఉడుపి హొటల్ స్టైల్ తన్నీ చట్నీ రెడీ.

# సినిమా న్యూస్



## పర్ఫెక్ట్ టైమింగ్ లో 'సతి లీలావతి'.. మెగా లావణ్యపై పాజిటివ్ వైబ్స్

వేసవి సెలవుల్లో థియేటర్లకు వచ్చే ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ ఒక పక్కా లోకల్ ఎంటర్టైనర్ సిద్ధమైంది. యాక్షన్ సినిమాలు, భారీ బడ్జెట్ హడావుడి మధ్య రిలేషన్ షిప్ డ్రామాలు పలకరించి చాలా కాలమైంది. ఆ లోటును భర్తీ చేసేందుకు లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ జంటగా 'సతి లీలావతి' మే 8న రాబోతోంది. 'భీమిలి కబడ్డీ జట్టు' ఫేమ్ తాతినేని సత్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై ఇప్పటికే ఇండస్ట్రీలో పాజిటివ్ వైబ్స్ కనిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో వచ్చే సినిమాల్లో ఏదో ఒక సీరియస్ ఎమోషన్ ఉంటుంది, కానీ 'సతి లీలావతి' మాత్రం పూర్తి సరదాగా సాగిపోయే కథ. భార్యాభర్తల మధ్య ఉండే ఆధిపత్య పోరాటాన్ని కామెడీ యాంగిల్‌లో చూపిస్తూనే, నేటి తరం జంటలు రిలేట్ చేసుకునేలా ఈ మూవీని రూపొందించినట్లు నిర్మాత నాగ మోహన్ తెలిపారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో నాగా మోహన్ నిర్మించిన ఈ చిత్రానికి సెన్సార్ బోర్డ్ క్లీన్ 'ఖ' సర్టిఫికెట్ ఇచ్చింది. అంటే ఎలాంటి అభ్యంతరాలు లేకుండా ఇంట్లోని చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ కలిసి చూడొచ్చని మేకర్స్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. సినిమా సక్సెస్ లో సంగీతం పాత్ర ఎప్పుడూ కీలకమే. మిక్కీ జె. మేయర్ అందించిన మెలోడీ సాంగ్స్ ఇప్పటికే వినేందుకు చాలా రిఫ్రెషింగ్‌గా ఉన్నాయి. అలాగే టీజర్ కంటెంట్ కూడా జనాలను బాగా ఎట్రాక్ట్ చేసింది. లావణ్య త్రిపాఠి కొణిదెల తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో మేజిక్ చేస్తుంటే, దేవ్ మోహన్ తన స్టైలిష్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్నారు. వీరికి తోడు సప్తగిరి, నరేష్, విటివి గణేష్ వంటి కమెడియన్ల టైమింగ్ సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్ అని చెప్పాలి. బినేంద్ర మీనన్ విజువల్స్ పోస్టర్లలోనే చాలా కలర్‌ఫుల్‌గా కనిపిస్తున్నాయి. సాధారణంగా మే నెలలో వచ్చే సినిమాలకు సమ్మర్ అడ్వాంటేజ్ ఉంటుంది. వేడి తాపాన్ని మర్చిపోయి కాసేపు హాయిగా నవ్వుకోవాలని ఆడియన్స్ కోరుకుంటారు. ఆ అంచనాలను అందుకోవడానికి 'సతి లీలావతి' పర్ఫెక్ట్ పాప్‌కార్న్ మూవీలా కనిపిస్తోంది.

కేవలం రెగ్యులర్ ఎంటర్టైన్మెంట్ తరహాలో కాకుండా, భార్యాభర్తల బంధంలోని విలువను సున్నితంగా టచ్ చేసినట్లు తెలుస్తోంది. ఉదయ్ పొట్టిపాడు డైలాగ్స్ కూడా కథలోని ఇంటెన్సిటీని పెంచేలా ఉన్నాయని టీమ్ చెబుతోంది. ఇక సమ్మర్ హాలిడేస్ లో అన్ని వర్గాల ఆడియెన్స్ కోసం ఈ 'సతి లీలావతి' అస్త్రం సిద్ధమైంది. తాతినేని సత్య తన పాత ఫామ్ ను మళ్ళీ రిపీట్ చేస్తే, మే 8న బాక్సాఫీస్ వద్ద మంచి హిట్ రావడం ఖాయం. ఒక ఫ్రెష్ జోడీని వెండితెరపై చూడాలనుకునే వారికి ఈ సినిమా ఒక మంచి ఆప్షన్ కాబోతోందని మేకర్స్ ధీమాగా ఉన్నారు. మరి ఈ సమ్మర్ బరిలో సతి లీలావతి ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో, భార్యాభర్తల చిలిపి గొడవలు ప్రేక్షకులను ఎంతవరకు మెప్పిస్తాయో వేచి చూడాలి.




## నితిన్.. గోల్డెన్ పాపతో హిట్టొచ్చేనా?



టాలీవుడ్ హీరోల కెరీర్‌లో కొన్నిసార్లు టాలెంట్ కంటే సెంటిమెంటే ఎక్కువ కనిపిస్తుంటుంది. ముఖ్యంగా నితిన్ విషయానికొస్తే, ఆయనకు హిట్ రావాలంటే ఒక పక్కా హీరోయిన్ సెంటిమెంట్ ఉండాలని ఇండస్ట్రీలో ఒక గట్టి నమ్మకం ఉంది. నిత్యా మీనన్ నుంచి రష్మిక మందన్నా వరకు.. నితిన్ కెరీర్ మలుపు తిప్పిన సినిమాల వెనుక హీరోయిన్ల లక్ ఫ్యాక్టర్ స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పుడు మళ్ళీ అదే మేజిక్ రిపీట్ చేయడానికి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక క్రేజీ కాంబినేషన్ సెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈసారి అందరి చూపు 'మిరాయ్' సినిమాతో యూత్‌లో మంచి క్రేజ్ తెచ్చుకున్న రితికా నాయక్ వైపు ఉంది. అసలు విషయం ఏంటంటే, నితిన్ హీరోగా సితార బ్యానర్‌లో రాబోతున్న కొత్త సినిమా కోసం రితికా నాయక్‌ను హీరోయిన్‌గా ఎంపిక చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇది ఇంకా అధికారికంగా కన్ఫర్మ్ కాకపోయినా, ఆమెనే ఫస్ట్ ఛాయిస్ అని ఫిల్మ్ నగర్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. మిరాయ్ సినిమాలో రితికా స్క్రీన్ ప్రెజెన్స్, ఆమెకు సోషల్ మీడియాలో ఉన్న ఫాలోయింగ్ చూసి మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాక్. నితిన్ కెరీర్ ఇప్పుడు కొంత ఒడిదుడుకులో ఉంది కాబట్టి, రితికా లాంటి ఫ్రెష్ ఫేస్ తోడవ్వడం ఖచ్చితంగా ప్లస్ అవుతుందని టీమ్ భావిస్తోంది. రితికా నాయక్ ఇప్పుడు ఇండస్ట్రీలో ఒక 'గోల్డెన్ లెగ్'లా కనిపిస్తోంది. ఆమె ఇదివరకు నటించిన అశోక వనంలో అర్జున్ కూడా మంచి ఫలితాన్ని ఇచ్చింది. చేసిన తక్కువ సినిమాలైనా అమ్మడి అందానికి మంచి క్రేజ్ ఉంది. యూత్ ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించడంలో సక్సెస్ అయ్యే ఛాన్స్ ఉంది. గతంలో 'ఇష్క్' సినిమాతో నిత్యా మీనన్, 'భీష్మ'తో రష్మిక నితిన్ మార్కెట్‌ను ఎలాగైతే రిఫ్రెష్ చేశారో, ఇప్పుడు రితికా కూడా అదే రేంజ్‌లో లక్ తీసుకొస్తుందని ఫ్యాన్స్ ఆశపడుతున్నారు. సితార బ్యానర్ అంటేనే ఒక మినిమమ్ గ్యారెంటీ బ్రాండ్ కాబట్టి, ఈ క్రేజీ కాంబోపై ఇప్పుడే అంచనాలు మొదలయ్యాయి. నిజానికి నితిన్ గత కొన్ని సినిమాల ఫలితాలు ఆయన్ని కొంత ఇబ్బందుల్లోకి నెట్టాయి. 'మాచర్ల నియోజకవర్గం', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' బాక్సాఫీస్ వద్ద నిలబడకపోవడంతో థియేట్రికల్ వాల్యూ తగ్గింది. ఇలాంటి టైమ్‌లో మళ్ళీ తన స్ట్రాంగ్ ఏరియా అయిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ వైపు ఫోకస్ పడింది. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలు తుది దశలో ఉన్నాయి. దర్శకుడు ఎవరు, కథా నేపథ్యం ఏంటి అనే వివరాలు త్వరలోనే బయటకు రానున్నాయి. హీరోయిన్ గా రితికా నాయక్ పేరు అఫీషియల్ గా అనౌన్స్ అయితే మాత్రం సినిమా బిజినెస్ పరంగా కూడా ఒక మెట్టు ఎక్కుతుందనడంలో సందేహం లేదు. వరుస వైఫల్యాల తర్వాత నితిన్ ఆడుతున్న ఈ సేఫ్ గేమ్ ఎంతవరకు వర్కవుట్ అవుతుందో చూడాలి. ఒక ఫ్రెష్ కాంబినేషన్, పక్కా కమర్షియల్ బ్యానర్ తోడైతే నితిన్ మళ్ళీ సక్సెస్ ట్రాక్ ఎక్కడం పెద్ద కష్టమేమీ కాదు.

## 'లెనిన్'ను ఇరికించేశారే..



టాలీవుడ్లో మరే కొత్త హీరోకూ అరంగేట్రంలో రాని హైప్ అక్కినేని కుర్రాడు అఖిల్‌కు వచ్చింది. మెగాస్టార్ తనయుడు రామ్ చరణ్ తొలి సినిమా 'చిరుత'ను మించి.. అఖిల్ డెబ్యూ మూవీ 'అఖిల్'కు క్రేజ్ కనిపించిందంటే అతిశయోక్తి ఏమీ కాదు. అరంగేట్రానికి ముందే అతను ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించాడు. 'అఖిల్'నేరుగా సూపర్ స్టార్ అయిపోతాడని అక్కినేని ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. కానీ ఊహించనిది జరిగింది. 'అఖిల్' డిజాస్టర్ అయింది. ఇక అప్పట్నుంచి హీరోగా నిలదొక్కుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నాడు కానీ.. ఫలితం ఉండట్లేదు. 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్'తో కాస్త కుదురుకున్నట్లే కనిపించినా.. 'ఏజెంట్'తో మళ్లీ పాతాళానికి పడిపోయాడు. ఇప్పుడిక తన ఆశలన్నీ 'లెనిన్' మీదే ఉన్నాయి. కానీ ఈ సినిమాకు రిలీజ్ విషయంలో తలనొప్పులు తప్పట్లేదు. ఏప్రిల్ 30న 'పెద్ది'తో వస్తున్న రామ్ చరణ్ కోసం అఖిల్ తన సినిమాను మే 1 నుంచి వాయిదా వేసుకుంటున్నట్లు ప్రకటించుకున్నారు కానీ.. ఇందులో త్యాగం ఏమీ లేదని కొన్ని రోజులకే తేలిపోయింది. 'పెద్ది' వాయిదా పడ్డా సరే.. మే 1న 'లెనిన్'ను రిలీజ్ చేయలేని పరిస్థితి కనిపించేసరికి అసలు విషయం జనాలకు అర్థమైపోయింది. దీంతో అనవసర నెగెటివిటీ ముసురుకుంది 'లెనిన్' చుట్టూ. మే 1 నుంచి వాయిదా వేసినపుడు 'లెనిన్' కోసం ఎంచుకున్న కొత్త డేట్ జూన్ 25. కానీ ఇప్పుడు 'పెద్ది' కొత్త డేట్ అదే కావచ్చని జోరుగా వార్తలు వస్తున్నాయి. ముందు 'టాక్సిక్' జూన్ 4 నుంచి వాయిదా పడుతుందేమో ఆ డేట్‌కు వద్దామని 'పెద్ది' టీం అనుకుంది. కానీ 'టాక్సిక్' వాయిదా ఉండదని.. చెప్పిన డేటుకే వచ్చేస్తుందని తాజాగా సమాచారం అందడంతో.. ఆ సినిమా నుంచి మూడు వారాల గ్యాప్ తీసుకుని జూన్ 25న తమ సినిమాను రిలీజ్ చేయాలని 'పెద్ది' టీం ఫిక్సయినట్లే కనిపిస్తోంది. 'లెనిన్' గురించి ఆలోచించే పరిస్థితిలో 'పెద్ది' టీం లేదు. ఈ చిత్రం ఎప్పుడెప్పుడు రిలీజవుతుందా అని ఇటు ట్రేడ్.. అటు ఆడియన్స్.. మొత్తంగా ఇండస్ట్రీనే ఉత్కంఠగా ఎదురు చూస్తోంది. 'పెద్ది' లాంటి భారీ చిత్రం వీలైనంత త్వరగా రావడం ఇండస్ట్రీకి చాలా అవసరం. కాబట్టి 'లెనిన్' కోసం 'పెద్ది' ఇంకా వెనక్కి వెళ్లే అవకాశం లేదు. ఇంతకుముందు డెడ్ లైన్ అందుకోలేని పరిస్థితుల్లో ఊరికే 'పెద్ది' పేరు చెప్పి 'లెనిన్'ను వాయిదా వేసింది టీం. కానీ ఇప్పుడు 'పెద్ది'తో తలపడలేక డేట్ మార్చుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలో ఈసారి డేట్ మార్చుకునే సమయంలో కారణం ఏం చెబుతారన్నది ఆసక్తికరం. మొత్తానికి రిలీజ్ డేట్ వ్యవహారం 'లెనిన్'కు పెద్ద తలనొప్పిగా మారింది పాపం.

## అడివి శేష్ 'డెకాయిట్'.. ఓవర్సీస్ లో సైలెంట్ ర్యాంపేజ్!



పెద్ద స్టార్ల సినిమాలు కూడా విదేశీ గడ్డపై వసూళ్ల కోసం కష్టపడుతున్న తరుణంలో, ఒక మిడియం రేంజ్ సినిమా సైలెంట్ గా వచ్చి రికార్డులు క్రియేట్ చేయడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. అడివి శేష్ సినిమా అంటే ఏదో ఒక డిఫరెంట్ కంటెంట్ ఉంటుందనే నమ్మకం ప్రేక్షకుల్లో బలంగా ఉంది. అందుకే భారీ హడావుడి లేకపోయినా, కంటెంట్ మీద ఉన్న భరోసాతో ఆడియన్స్ సినిమా చూస్తారు. లేటెస్ట్ గా 'డెకాయిట్: ఎ లవ్ స్టోరీ' ఓవర్సీస్ బాక్సాఫీస్ వద్ద సాధిస్తున్న వసూళ్లు చూస్తుంటే శేష్ బ్రాండ్ వాల్యూ ఏంటో మరోసారి అర్థమవుతుంది. ఒక సినిమా ప్రాఫిట్ జోన్‌లోకి రావాలంటే మొదటి వీకెండ్ తరువాత కూడా క్లిక్ అవ్వాలి. 'డెకాయిట్' ఓవర్సీస్ టార్గెట్ 1.3 మిలియన్ డాలర్స్. అయితే, ఈ చిత్రం ఇప్పటికే ఆ మార్కును దాటేసి 1.4 మిలియన్ల డాలర్ల గ్రాస్‌తో అధికారికంగా లాభాల బాట పట్టింది. కథను నమ్ముకుంటే మార్కెట్‌లో ఎలాంటి మంచి కలెక్షన్స్ ఉంటాయి. 'మేజర్', 'హిట్ 2' సినిమాలతో శేష్ సంపాదించుకున్న క్రెడిబిలిటీ ఇప్పుడు ఈ సినిమాకు పెద్ద ప్లస్ అయ్యింది. మేకర్స్ సినిమాను భారీ పాన్ ఇండియా హంగులతో కాకుండా, కథకు అవసరమైనంత వరకే ఖర్చు పెట్టి రియలిస్టిక్‌గా తెరకెక్కించారు. దీనివల్ల రిలీజ్ కు ముందే బిజినెస్ పరంగా బయ్యర్లు సేఫ్ జోన్‌లో ఉన్నారు. ఇప్పుడు వస్తున్న ప్రతి డాలర్ లాభాల కిందకే లెక్క. ముఖ్యంగా యూఎస్‌లో ప్రీమియర్స్ నుంచే మంచి సినిమా అనే టాక్ రావడంతో వీక్‌డేస్‌లో కూడా వసూళ్లు నిలకడగా ఉన్నాయి. సెకండ్ వీకెండ్ నాటికి ఈ వసూళ్లు 1.5 మిలియన్ డాలర్స్ మార్కును తాకే అవకాశం ఉంది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma